Regd No M. 1118

శ్రీ మద్భగవద్గీత
(తంబిమ ముద్రణము)
వ్యాఖ్యాత:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-3-0.
ఆంధ్ర గ్రంథమాల,
6,7, తంబుశెట్టివీధి, మద్రాస్

ఆంధ్రపత్రిక

తెలుగు మెఱుగుల
గ్రంథకర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- తపాలాఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల,
6,7, తంబుశెట్టివీధి, మద్రాస్

The Andhra Patrika, Madras. } సంపుటం 37, సంచిక నెం. 42 వికృతి సం॥ వైశాఖ బ॥ ఏకాదశి శుక్రవారం 12-5-1950 {Founder: K. NageswaraRao

సైన్యసహాయంతో కమ్యూనిస్టుముప్పు నివర్తింపచేతి



ఢిల్లీలోని జక్‌రాయబార కార్యాలయంవారు మే 9 న తేదీన జరిపిన స్వాతంత్ర్య దినోత్సవం జరిపారు. ఆ మహోత్సవాలకు ప్రధాని నెహ్రూ, కుమార్తె ఇందిరాగాంధీసహా హాజరైనారు. జక్‌రాయబారి సతీసమేతంగా ప్రధాని నెహ్రూను ఆహ్వానించుతున్నారు.

కేంద్ర రాష్ట్రప్రభుత్వాల సహకార ఆవశ్యకత

కార్యవర్గతీర్మానానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సర్వసభ్య సమావేశామోదం

విజయవాడ, మే 11: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సర్వసభ్యసమావేశం ఇవ్వాళ శ్రీయన్. జి. రంగాగారి అధ్యక్షతను సమావేశమై కార్యవర్గమువారి ఈ క్రిందితీర్మానమును ఆమోదించినది. కార్యవర్గము కమ్యూనిస్టు ముప్పుగురించి ఏప్రిల్ 1 న చిత్తూరులో చేసిన తీర్మానమును కమిటీవారి దృష్టికి తేబడెను.

రాష్ట్ర ప్రధాని కుమారస్వామి రాజాగారు యిటీవల ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం తీర్మానాలను లక్ష్యం చేయనని తెలిపిన విషయమును ఖండించుచు రంగాగారు ప్రతిపాదించిన సవరణకూడ అంగీకరించబడెను.

శ్రీ మేడూరు నాగేశ్వరరావుగారు రాష్ట్ర ప్రభుత్వము కాంగ్రెసు ప్రభుత్వమే గనుక దాన్నిగూర్చి యిట్టి తీర్మానం చేయుట ప్రజలలో భీతావహము కలుగజేయును కావున దానికి ప్రతికూలంగా ఒక తీర్మానం చేయదలచిరి. దాన్ని ఒక్క సభ్యుడే బలపరచెను. నాగేశ్వరరావుగారు తీర్మానమును ఉపసంహరించుకొనిరి.

ముఖ్య తీర్మానం అధ్యక్షులు ప్రతిపాదించగ దానిపైని ప్రకాశం, తిమ్మారెడ్డి, అనంతశయనం అయ్యంగారు, ఎం. వెంకటాద్రి, గద్దె విష్ణుమూర్తి మున్నగువారు ఉపన్యసించిరి.

సభ 2-30 గ. ముగిసినది కార్యవర్గం తిరిగి సాయంకాలం సమావేశమగును.

తీర్మానపాఠం

"ప్రస్తుతపు రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది కమ్యూనిస్టు సవాలును ఎదుర్కొనుటకు తగిలేదు. ఈ సంఘమువారి తీర్మానమును మదరాసు మంత్రులు కొందరు సరిగా గ్రహించ లేక పోవుట విచారకరము. అదిగాక వారు కమ్యూనిస్టు చర్యల యొక్క అంతరార్థమును కూడ తెలుసుకొనినట్లు తెలియుచున్నది. రెండున్నర సంవత్సరముల నుండి రాష్ట్రములోని ప్రజా జీవితమును, రాజకీయ అధికారమును ధిక్కరించుచున్న కమ్యూనిస్టు ముప్పును మిలిటరీ పోలీసు సమష్టి చర్యలతో రాష్ట్ర ప్రభుత్వములు ఎదుర్కొనవలసిన సమయము

(2 వ పేజి చూడుడు)

"అవసరమైతే తిరిగి ఆటంబాంబు ప్రయోగించడానికి వెనుతీసేది లేదు"

హిరోషిమాపై తమ విధ్వంసకచర్యను సమర్థిస్తూ ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటన

వాషింగ్టన్, మే 10: "1945 లో హిరోషిమా నగరంపై మొట్ట మొదటిసారిగా ఆటంబాంబును ప్రయోగించవలసి వచ్చిన పరిస్థితినే మళ్లీ నే నెదుర్కోవలసివస్తే ఆటంబాంబును ప్రయోగించవలసిందిగా ఉత్తర్వుచేస్తాను" అని అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ నేడు ప్రకటించాడు.

ఈయన ప్రస్తుతం పశ్చిమ అమెరికన్ రాష్ట్రాలలో పర్యటిస్తున్నాడు. ఈ పర్యటన సందర్భంలో ప్రసంగిస్తు యిలా అన్నాడు. 1945 జులైలో న్యూమెక్సికోలో మొట్టమొదట ఆటంబాంబులను సంధించగానే. నూతనంగా కనిపెట్టబడిన యీ మహాచ్ఛక్తిని ప్రపంచ సౌభాగ్యానికి వినియోగించవలెనని నిశ్చయించుకొన్నారు. ఈ మహత్తర శక్తిని ప్రపంచశాంతిసౌభాగ్యాలకు వినియోగించవలెననే యీనిర్ణయాన్ని నేను మార్చుకోవలసిన అవసరం యింతవరకు యేర్పడలేదు" అర్కాన్సాస్ అణుశక్తి పరిశోధనాలయంలో, పరిశోధన మూలంగా బయల్పడే విజ్ఞానంవల్ల నౌకలను, విమానాలను, అణుశక్తితో నడుపగల యంత్రాలు నిర్మించడానికి వీలగును అని ట్రూమన్ చెప్పాడు.

ఈ పరిశోధనాలయం ప్రస్తుతం నిర్మింపబడుతున్నది. అణుశక్తి కమీషన్, వైద్యపరిశ్రమలు, విశ్వవిద్యాలయ పరిశోధనసంస్థలు ఒకచోటనుండి ఒక చోటికి పరస్పరం ఉన్న శాస్త్ర పరిశోధనాలయాలు, వీటన్నిటి సమష్టి కృషిఫలితమే, ఆర్కాన్సాస్ పరిశోధనాగారం. ఇందలి పరిశోధనలు ఫలించినకంటే, ప్రపంచ శాంతి స్థాపన విషయంలో అమెరికా పలుకుబడి చాలా ఎక్కువ కాగలదు.

తూర్పు బెంగాలుకు మే 1 వ వారం 30 వేల హిందువుల ప్రయాణం

కాందిశీకుల తిరుగుప్రయాణ వివరాలు

న్యూఢిల్లీ, మే 10: మే 7 వ తారీఖుతో అంతమయిన వారంలో దామాషాని రోజూ నాలుగు వేలమంది హిందూశరణార్థులు పడమటి బెంగాలునుంచి తూర్పుబెంగాలుకు వెడుతున్నారనీ, అలాగే 15 వందలమంది మహమ్మదీయులు తూర్పుబెంగాలునుంచి పడమటి బెంగాలుకు వెడుతున్నారనీ, అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది. ఈ వారంలో తూర్పుబెంగాలుకువచ్చిన హిందువుల సంఖ్య 30 వేల 850. అలాగే పడమటిబెంగాలుకు వచ్చిన మహమ్మదీయుల సంఖ్య 10 వేల 900.

వారాంతానికి తూర్పు బెంగాలునుంచి పడమటి బెంగాలుకు వెళ్లిపోయిన హిందువులు 82 వేల 731. పడమటి బెంగాలునుంచి తూర్పు బెంగాలుకు వెళ్లిన మహమ్మదీయుల సంఖ్య 34 వేల 468.

తూర్పు బెంగాలు ఇండియా పాకిస్థాన్ ఒడంబడిక సూత్రాలు ఇంకా పూర్తిగా అమలులోకి రాకపోయినా, పరిస్థితులు బాగా అదుపులోకి వస్తున్నాయని తెలుస్తున్నది.

తూర్పు బెంగాలులో ఒకఅల్పసంఖ్యాకుల సంఘం ఏర్పాటుచేశారు. దీనికి అఫ్జల్ అలీ అధ్యక్షులు. దీనికి మనోరంజన్ ధార్ కార్యదర్శిగా ఉన్నారు.

సంఘాల ఆఫీసుల దగ్గర నియామకాలు సమీక్షించబడ్డాయనీ, శరణార్థులు సుఖంగా ప్రయాణం చెయ్యడానికి తగిన అవకాశాలు కల్పించబడుతున్నాయనీ తెలుస్తున్నది.

అయితే అన్సారులు ఇంకా ఇబ్బందులు పెడుతున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ విషయాలన్నీ పాకిస్థాన్ ప్రభుత్వానికి తెలియజెయ్యబడ్డాయని తెలుస్తున్నది.

అల్లీప్రభుత్వ ఓటమికి కన్సర్వేటివ్‌ల విఫలయత్నం

23 ఓట్ల మెజారిటీతో కార్మికపక్షం గెలుపు

లండన్, మే 10: రైల్వేలలోరవాణా చార్జీలను పెంచుటకు ప్రభుత్వం కామన్సులో ప్రవేశపెట్టిన ప్రతిపాదనను కన్సర్వేటివ్‌లు సవాలుచేశారు. సవాలుపై ప్రభుత్వ ప్రతిపాదనను ఓటింగుకు పెట్టగా 23 ఓట్లు మెజారిటీతో ఆట్లీ ప్రభుత్వం నెగ్గింది. ప్రతిపాదనకు అనుకూలంగా 306 ఓట్లు, వ్యతిరేకంగా 283 ఓట్లు వచ్చినవి.

లిబరల్స్ 9 మందిలో 4 గురు ప్రభుత్వానికి అనుకూలంగా ఓటుచేశారు. మిగతా 5 గురు గైర్‌హాజరైనారు.

ఆట్లీ ప్రభుత్వాన్ని ఓడించుటకు కన్సర్వేటివ్‌లు యిలా సవాలుచేయడం యిదితొమ్మిదవసారి. తమ స్వాధీనంలో నడుపబడుతున్న రైల్వేలలోనూ, కాలువలపై రవాణా చార్జీలను 162/3 % పెంచుటకు ప్రభుత్వం యీ ప్రతిపాదనను కామన్సులో ప్రవేశపెట్టింది. ఈ చార్జీలను పెంచక పోయినట్లైతే, ప్రభుత్వ రైల్వేలు 50 లేక 60 మిలియన్ పౌనుల నష్టానికి గురికావలసి వస్తుంది.

ఈ ప్రతిపాదనపై ఓటింగు జరిగే సమయంలో కన్సర్వేటివ్ నాయకుడు విన్‌స్టన్ చర్చిల్ సభలో ఉన్నాడు. ప్రధాని క్లెమెంట్ ఆట్లీ ఆంగ్లో-అమెరికన్ యాత్రిక సంఘంవారు అమెరికా విదేశాంగ మంత్రి ఎచిసన్‌కు యిస్తున్న విందుకు వెళ్లాడు. డిప్యూటి ప్రధాని హెర్బర్ట్ మారిషన్, విదేశాంగ మంత్రి బెవిన్‌లు గూడా సభలో లేరు.

ఆట్లీ ప్రభుత్వం యిదివరలో రెండుసార్లు గండంగడిచి బయటపడింది. మార్చి 29 వ తేదీన ఒకసారి ఓడిపోంది. కాని ఇది స్వల్ప సమస్య విషయంలో గనుక, ప్రభుత్వం రాజీనామా యివ్వ నవసరం లేకపోయింది. క్రితం సోమవారంనాడు, అధ్యక్షుని ఓటుతో గండంగడిచి గట్టెక్కింది.

ఖరే దరఖాస్తుపై విచారణ సమాప్తి

తీర్పు వాయిదా

న్యూఢిల్లీ, మే 10: తూర్పు పంజాబు శాంతి రక్షణ చట్టంకింద మార్చి 28 న తన పై జారీచేయబడిన బహిష్కరణ ఉత్తర్వు న్యాయ సమ్మతం కాదంటూ డా॥ ఎన్. బి. ఖరేగారు పెట్టుకున్న పిటిషన్‌మీద సుప్రీంకోర్టు విచారణ పూర్తి అయింది. తీర్పు వాయిదా పడింది.

మంత్రివర్గంలో మార్పు అవసరమని కాశేశ్వరరావుగారి సవరణకు సమ్మతి

విజయవాడ, మే 11: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సర్వసభ్యసమావేశం ఇవ్వాళ శ్రీయన్. జి. రంగాగారి అధ్యక్షతను సమావేశమై కార్యవర్గమువారి ఈ క్రిందితీర్మానమును ఆమోదించినది. కార్యవర్గము కమ్యూనిస్టు ముప్పుగురించి ఏప్రిల్ 1 న చిత్తూరులో చేసిన తీర్మానమును కమిటీవారి దృష్టికి తేబడెను.

రాష్ట్ర ప్రధాని కుమారస్వామి రాజాగారు యిటీవల ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం తీర్మానాలను లక్ష్యం చేయనని తెలిపిన విషయమును ఖండించుచు రంగాగారు ప్రతిపాదించిన సవరణకూడ అంగీకరించబడెను.

శ్రీ మేడూరు నాగేశ్వరరావుగారు రాష్ట్ర ప్రభుత్వము కాంగ్రెసు ప్రభుత్వమే గనుక దాన్నిగూర్చి యిట్టి తీర్మానం చేయుట ప్రజలలో భీతావహము కలుగజేయును కావున దానికి ప్రతికూలంగా ఒక తీర్మానం చేయదలచిరి. దాన్ని ఒక్క సభ్యుడే బలపరచెను. నాగేశ్వరరావుగారు తీర్మానమును ఉపసంహరించుకొనిరి.

ముఖ్య తీర్మానం అధ్యక్షులు ప్రతిపాదించగ దానిపైని ప్రకాశం, తిమ్మారెడ్డి, అనంతశయనం అయ్యంగారు, ఎం. వెంకటాద్రి, గద్దె విష్ణుమూర్తి మున్నగువారు ఉపన్యసించిరి.

సభ 2-30 గ. ముగిసినది కార్యవర్గం తిరిగి సాయంకాలం సమావేశమగును.

తీర్మానపాఠం

"ప్రస్తుతపు రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది కమ్యూనిస్టు సవాలును ఎదుర్కొనుటకు తగిలేదు. ఈ సంఘమువారి తీర్మానమును మదరాసు మంత్రులు కొందరు సరిగా గ్రహించ లేక పోవుట విచారకరము. అదిగాక వారు కమ్యూనిస్టు చర్యల యొక్క అంతరార్థమును కూడ తెలుసుకొనినట్లు తెలియుచున్నది. రెండున్నర సంవత్సరముల నుండి రాష్ట్రములోని ప్రజా జీవితమును, రాజకీయ అధికారమును ధిక్కరించుచున్న కమ్యూనిస్టు ముప్పును మిలిటరీ పోలీసు సమష్టి చర్యలతో రాష్ట్ర ప్రభుత్వములు ఎదుర్కొనవలసిన సమయము

(2 వ పేజి చూడుడు)

"భారతీయుసమస్యపై రౌండు టేబిల్ సమావేశంవెంటనేజరగాలి"

దక్షిణాఫ్రికాకు ఇండియా ప్రభుత్వ సూచన

న్యూఢిల్లీ, మే 10: గ్రూపు ప్రాంతాలబిల్లు చర్చలో ఉండగానే ఇండియా పాకిస్తాను ద. ఆఫ్రికాలమధ్య రౌండు టేబిలు సమావేశం సత్వరం జరగాలని ఇండియా ప్రభుత్వం దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని తొందరపెట్టినట్లు తెలుస్తున్నది.

ద. ఆఫ్రికాలోని భారతీయుల సమస్యను గురించి చర్చించడానికై ఏర్పాటు చేయబడిన ఈ రౌండు టేబిలు సమావేశానికి తేదీ నిర్ణయం కాలేదు. ఈలోగా ద. ఆఫ్రికా ప్రభుత్వం అక్కడి భారతీయుల కష్టాలను ఇనుమడింపజేసే గ్రూపు ప్రాంతాల బిల్లును శాసనం చేయ యత్నిస్తున్నది. ఈబిల్లు నిలిపిపెట్టనునీ, ఆసియావాసుల భూమి ఆమరకం చట్టంపై చర్య తీసుకొనవద్దనీ ఏప్రిలు 1 నే ఇండియా ప్రభుత్వం ద. ఆ. ప్రభుత్వానికి విజ్ఞాపన చేసి ఉన్నదట.

బెల్లం కంట్రోలు వుత్తర్వు ఉపసంహరణ

మదరాసు, మే 10: ప్రభుత్వము మదరాసు బెల్లం కంట్రోలు ఉత్తర్వును ఉపసంహరించిరి.

అద్దకపు రంగు అని ఉప్పు అమ్మిన వ్యక్తికి 10 ఏళ్ల ఖైదు

ఇండియాను మోసం చేసిన అమెరికావ్యాపారి

లాస్ ఏంజెల్స్, మే 10: అద్దకపు రంగు అని పేరు పెట్టి విదేశాలకు మామూలు ఉప్పు, నిక్రయించి మోసంచేసినందుకు ఇర్వింగ్ క్రాన్ మనకు (వయస్సు 29, 10 సంవత్సరాల కారాగారశిక్ష విధించారు.

ఇతడు ఈ విధంగా ఇండియా, హాలెండు, బెల్జియం, ఇటలీలను దగా చేశాడు. ఆయా దేశాలకు నష్టపరిహారం కట్టి ఇవ్వకపోవడం వల్ల కూడా ఇర్వింగ్‌ను కోర్టు ఆజ్ఞాపించింది. —పి. టి. ఐ

సాంబశివన్ ఉరిశిక్ష రద్దు

ప్రీవీ కౌన్సిలు తీర్పు

లండన్, మే 10: సాంబశివన్ ఉరిశిక్ష రద్దుచేస్తూ ప్రీవీ కౌన్సిలు తీర్పు ఇచ్చింది.

ఈ సాంబశివన్‌కు ఆ యుధాలతో ఉన్నాడనే నేరంకింద జె. హోరు సుప్రీంకోర్టులో మరణశిక్ష విధించారు. ప్రీవీ కౌన్సిలు న్యాయమూర్తులు మార్చి 30 వ తేదీని ఈ శిక్ష రద్దు చేశారు. సాంబశివన్‌ను, రెండవసారి విచారణ చేసినపుడు, ఆయుధాలు ధరించాడన్న విషయంలో ఇతని నిర్దోషిత్వం ఆ సెషన్సులను తెలియబరచలేదనీ అందుచేత అవిచారణ తృప్తికరంగా లేదనీ న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు.

ఈ కారణంచేతనే సాంబశివన్ పై విధించిన మరణశిక్షను న్యాయమూర్తులు రద్దుచేశారు.

ఢిల్లీకి మున్షీ రాక

న్యూఢిల్లీ, మే 10: కె. యం. మున్షీగారు సతీ సమేతంగా నేను ఢిల్లీ చేరారు.

ప్రచ్ఛన్నయుద్ధం, దూరప్రాచ్యవ్యవహారాలపై బ్రిటిష్ అమెరికా విదేశాంగ మంత్రుల గోష్ఠి సమాప్తి

లండన్, మే 10: యూరప్‌లో జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధాన్నిగూర్చి, దూరప్రాచ్య రాజకీయాలను గురించి బెవిన్, ఎచిసన్‌లు రెండు రోజులుగా సాగిస్తున్న సంభాషణలు నేటితో సమాప్తమైనట్లు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయోద్యోగులు వెల్లడి చేశారు.

దూరప్రాచ్య రాజ్యాలనుగూర్చి వీరు దళిత రాజ్యాలలో ప్రబలుతున్న కమ్యూనిస్టు ప్రమాదాన్ని మనస్సులో వుంచుకొనిన్నీ, యుద్ధంవల్ల ఏర్పడిన హెచ్చు కుందులవల్ల ఏర్పడిన ఆర్థికపరిస్థితిని దృష్టిలో వుంచుకునిన్నీ చర్చలు సాగించినట్లు ఆ ఉద్యోగులు పేర్కొన్నారు.

యూరప్‌కు సంబంధించి నంతవరకు వారు అచ్చట భారీ పరిశ్రమలను సమీకరించడాన్ని గూర్చి ఫ్రెంచి వారు సూచించిన పథకాన్ని గూర్చి చర్చలు జరిపారు. ఫ్రెంచివారు ఈ పథకాన్ని గతరాత్రి హఠాత్తుగా ప్రవేశపెట్టారు.

రేపు అగ్రరాజ్యత్రయ విదేశాంగ మంత్రుల సమావేశం జరుగుతుంది. అంతకు ముందు వీరిద్దరు కలిసి సర్వ సమస్యలను సాకల్యంగా చర్చించి, ఈ సమావేశంలో చర్చకు రావలసిన అంశాలను బాగా అవలోకించారు. ఈ చర్చల ఫలితాంశాలు ఇద్దరకు తృప్తి కల్గించాయి.

ఇప్పుడు ట్రూమన్ ఒక పథకాన్ని తెచ్చారు గదా! ఆ విషయమై కామన్ వెల్తు రాజ్యాలతో చర్చిస్తారా అని ఒక విలేఖరి వారిని అడుగగా, ఆ విషయాన్ని గూర్చి తమకేమీ తెలియదని వారు ప్రత్యుత్తరం ఇచ్చారు.

నిజానికి వీరు ఈ రెండు రోజులలో జరిపిన చర్చలు ఎక్కువగా దూరప్రాచ్య రాజ్యాలను గూర్చినవే అయినా ఈ చర్చలకు దూర ప్రాచ్య విషయాలలో సలహాదార్లుగా పనిచేస్తున్న వారి నెవరిని పిలువ లేదని తెలుస్తున్నది.

పోతే ఇప్పుడు ఈ సమావేశఫలితంగా బ్రిటన్ తాను ఇంకా చైనా యుద్ధంలో ఉపయోగించేందుకు గాను ఆయుధాలను, ఇతర సాధనాలను ఫ్రాన్సుకు అందజేయగలదని ప్రకటిస్తుందని ఇక్కడి చాలా మంది భావిస్తున్నారు.

నిజంగా ఈ సహాయాన్ని చేయడానికే బ్రిటన్ నిశ్చయించుకొన్నట్లయితే దూర ప్రాచ్య రాజ్యాలలో ఇంతవరకు తలెత్తి దారిని నడుస్తున్న పశ్చిమశ్యేయోరాజ్యాల వారు సన్నికృష్టమైన ఒక కొత్త పద్ధతిని అనుసరించగలదని చెప్పవలసి వస్తున్నది.

దూర ప్రాచ్యంలో వీరు ఇటువంటి విధానాన్ని అనుసరించడానికి ఈప్రకటన ఒక సూచనవంటిది. ఇది ఇందుకు మరి రెండు కారణాలుకూడా తోడుపడుతున్నాయి. ఒకటి ఇండోచైనాకు అమెరికా సహాయంచేయాలని నిశ్చయించుకున్నది. రెండు దూర ప్రాచ్య రాజ్యాల సహాయపథకం క్రింద అమెరికా కేటాయించదలచిన 640 లక్షల డాలర్లలోను 80 లక్షల డాలర్ల దాకా సులయూకు సహాయంచేయగలమని స్టేట్ శాఖవారు ప్రకటించారు.

కాని ఇంతి ధన సహాయం అమెరికా సులయూకుచేసినా అచ్చటి సమస్యలు ఎట్లా పరిష్కారం అవుతాయని చాలా మంది అనుమానిస్తూనే ఉన్నారు. సులయూకు కావలసింది, అర్థబలంకాదు అంగబలం. గెరిల్లాలను ఎదుర్కొనేందుకు గాను సులయూకు మనుష్యులు కావాలి. అభివృద్ధి పొందించేందుకు నిపుణులు కావాలి. ఇవి డబ్బుతో జరిగేపనులు కావని అభిజ్ఞుల అభిప్రాయం.

ఇదికాక మరో సమస్య గూడా ఈ సమావేశంలో చర్చకువస్తుంది. అది గూడా దూరప్రాచ్య విషయాలకుసంబంధించిందే. జపానతో శాంతిసమాధానాన్ని ప్రత్యేకం. చేసుకోవాలా వద్దా అన్నది ఈసమస్య.

15 కోట్ల ఫ్రాంకుల ఆయుధాల సప్లయి

1950 లో ఫ్రాన్సుకు అమెరికా సహాయం: రక్షణమంత్రి ప్రకటన

పారిస్, మే 10: ఫ్రెంచి రక్షణ శాఖామంత్రి రెనీప్లెవెన్ ఈరోజు శాసనసభలో ప్రసంగిస్తూ ఫ్రాన్సుకు అమెరికా 1950 లో సైనిక సహాయ కార్యక్రమం కింద 15 కోట్ల ఫ్రాంకుల విలువగల ఆయుధాలు సప్లయి చేయగలదని ప్రకటించాడు.

ఒంగోలు పశువస్తుప్రదర్శనములు: కుస్తీపోటీలు.

దక్షిణ హిందూస్థాన యువతీ యువకులకు కుస్తీ పోటీలు

వస్తుప్రదర్శనములు 19 మే నుండి - పశుప్రదర్శనములు 24 మే నుండి 28 మే వరకు ఒంగోలులో జరుగును - కుస్తీలకు స్థాల్పుదు దరఖాస్తులు 16-5-1950 లోగా.

కుస్తీలు:—	1 తరగతి 155—	2 తరగతి 132—	3 తరగతి 120 పౌనులు
I బహుమతి	రు. 316/- వెండిగద	రు. 116/-	రు. 100/- వెండి బకెట్లు
II బహుమతి	రు. 116/- వెండిబకెట్	రు. 80/-	రు. 50/- వెండిబకెట్లు

ఎనిమిదోర్సుపు మూడు తరగతులలో (120, 110, 100 పౌనుల) తూకములో పోటీలు జరిపి రు. 50/- 40/- 30/-లు బహుమతి యివ్వబడును. కత్తి, కర్రసాము, రండర ప్రదర్శనములకు బహుమతులు కలవు. వివరములకు:

కుస్తీ కార్యదర్శి పి. ఆర్. బావాజి, | పోతుల వెంకటనరసయ్య, కార్యదర్శి.

పంచాంగం

విక్రతి సం॥ వైశాఖ బ॥ ఏకాదశి 1950 సం॥ మే 12 శుక్రవారం

శు॥ ఏకాదశి రా 8.30 వరకూ ఉ 6.50 నక్షత్రం సా 5.32 ల 7.19 కు.

బ॥ ద్వాదశి మే 13 శనివారం

శ॥ ద్వాదశి రా 10.50 వరకూ పు 9.34 నక్షత్రం రా 11.5 ల 12.53 కు.



ఆంధ్రపత్రిక

వికృతి సం॥ వైశాఖ బ॥ ఏకాదశి శుక్రవారం

ఆగ్నేయాసియా సమస్యలు

బర్మా అంతర్యుద్ధం పరిసమాప్తం కాకపోయినా ఉధృతంతగ్గింది. థాకిన్‌నూ మంత్రివర్గం తిరుగుబాటుదారులను చేరదీయటానికి ప్రయత్నిస్తున్నది. రాజకీయ పరిస్థితులు అదుపులోకి రావడంతో బర్మాప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణంపై యావచ్ఛక్తిని వినియోగించడానికి అవకాశం లభించింది.

కామన్వెల్తు రాజ్యాలు బర్మాకు అప్పుగా ఇవ్వడానికి నిర్ణయించిన 60 లక్షల పౌన్లలో బ్రిటిష్ ప్రభుత్వం తన వాటా 37.5 లక్షల పౌనులను మంజూరు చేసింది. బర్మా ఈ ఋణాన్ని బియ్యం, తదితర ముడిపదార్థాలను సప్లయి చేయుటద్వారా చెల్లించగలదు. ఇటీవల మాల్కాం మాక్డొనాల్డు రంగూన్ వెళ్లి ఇందుకు సంబంధించిన వివరాలన్నింటినీ బర్మా ప్రభుత్వ ప్రతినిధులతో చర్చించిరి. ఋణము చెల్లింపుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అయినవెంటనే బ్రిటిష్ పార్లమెంటు ఋణ మొత్తమును మంజూరు చేసినది.

భారత పార్లమెంటు క్రిందటి మాసమే బర్మాకు ఇవ్వవలసిన ఋణమొత్తాన్ని మంజూరుచేసెను. భారతదేశానికికూడా బియ్యంసప్లయిచేసే బర్మా ఈ ఋణాన్ని తీర్చవలసిఉంది. దేశంలో అంతర్యుద్ధం తగ్గి శాంతి ఏర్పడితే ధాన్యోత్పత్తికి ఇంతవరకూ ఉంటున్న అంతరాయాలు తొలగిపోగలవు. అప్పుడు విరివిగా బియ్యమును తదితర పదార్థాలనూ ఎగుమతిచేసి ఈ ఋణమును త్వరలోనే చెల్లించివేయుట సాధ్యము కాగలదు.

బర్మా అంతర్యుద్ధం ముగిసి అచల సంపూర్ణమైన శాంతి ఏర్పడ్డం ఆ దేశమునకు ఇరుగు పొరుగున ఉన్న అన్ని దేశాలకూ అవసరమే. ముఖ్యంగా ఇండోచైనాలో చైనా కమ్యూనిస్టుల సహాయంతో హోచిమిన్ పడుం తీవ్రయుద్ధానికి సన్నద్ధమగుచున్న సమయంలో బర్మాలో శాంతి ఏర్పడ్డం చాలా అవసరం. బ్రిటిష్ పార్లమెంటులో బర్మా ఋణానికై జరిగిన చర్చలో ప్రభుత్వపక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు కూడా ఇదే విషయాన్ని ఉద్ఘాటించి ఉన్నారు.

మలయా, పాకిస్తాన్ భారత దేశాలకు కమ్యూనిజం వ్యాపించకుండా చేయడానికి బర్మాలో పరిస్థితులను చక్కచేసి, అక్కడ కమ్యూనిజంకు స్థానం లేకుండా చేయడం అవసరమని కూడా సంవత్సరాలక్రితం భారతదేశంవచ్చి [illegible] లోనూ సభ్యుడుగా ఉన్న ప్రొఫెసర్ వ్యాట్ హెచ్చరించాడు. వీరివాదం కొంతవరకు సమర్థనీయమే. కాని మలయా, పాకిస్తాన్, భారతదేశాల్లో ప్రజల జీవన ప్రమాణం హెచ్చక, దేశ ఆర్థిక పరిస్థితులు చక్కబడకున్న బర్మాలో శాంతి ఏర్పరచటానికి ఎంత ఖర్చుచేసినా ప్రయోజనం ఉండదు. కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టినందువల్ల ఇతర ప్రాంతాల్లో కమ్యూనిజం తలెత్తదని అనుకొనుట భ్రమే కాగలదు.

ఈ సమస్య సిడ్నీ సమావేశంలో ఫిలిప్పీన్సు సమావేశంలో నూ చర్చకు రాగలదని ఆదిలో భావించబడెను. కాని ఇప్పుడు అట్టి అవకాశం ఉన్నట్లు కన్పించదు. లండన్‌లో జరిగిన కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశంలోనూ, తరవాత కొలంబోలో జరిగిన విదేశాంగ మంత్రుల సమావేశంలోనూ ఆగ్నేయాసియాలో కమ్యూనిజంను ఎదుర్కొనే విషయమై దీర్ఘచర్చలు జరిగినవి. ఆ చర్చల పర్యవసానమే సిడ్నీ సమావేశము కావచ్చు.

ఇదే సమస్యను లండన్‌లో సమావేశమౌతున్న బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా విదేశాంగ మంత్రులు చర్చించగలరు. కాని కమ్యూనిస్టు సమస్య ఇలాంటి సమావేశాలవల్లా, చర్చలవల్లా పరిష్కారంకాదు. ఈ సమస్యా పరిష్కారము సందర్భంలో ఆగ్నేయాసియా నంతట్నీ ఏకదేశంగా భావించి అవసరమైన చర్యలు తీసుకోవలసి యుంటుంది. ఆగ్నేయాసియా దేశాల సహాయార్థం అమెరికా ప్రతిపాదించిన పథకాన్ని పరిశీలిస్తే అగ్రరాజ్యాలు ఈ ప్రధాన విషయాన్ని గ్రహించినట్లు కన్పించదు. అగ్రరాజ్యాలు అసలు సమస్యను అవగతం చేసుకొని తగిన చర్యలు తీసుకొనుటకు సంసిద్ధమయ్యేవరకూ ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టుట సాధ్యంగాదు.

కాశ్మీర్ సమస్యపై ఓవెన్‌డిక్సన్ లియాఖ తాలీ చర్చలు

న్యూయార్క్, మే 10: పాకిస్తాన్ ప్రధాని లియాఖ తాలీ ఖాన్, కాశ్మీర్ మధ్యవర్తి సర్ ఓవెన్ డిక్సన్, యీనెల 20 నిముషములపాటు, కాశ్మీర్ వ్యవహారాలను చర్చించారు.

సర్ ఓవెన్ డిక్సన్, లియాఖతాలీ బస చేస్తున్న వాల్టార్స్ ఆస్టోరియా హోటల్‌కు వెళ్లాడు. అక్కడే ఉభయుల సమావేశం జరిగింది.

ఐక్యరాజ్య సమితి కార్యాలయంలో పాకిస్థాన్ తాత్కాలిక ప్రతినిధి, ఆర్. యస్. ఘజారీకూడా యీ సంప్రదింపుల సందర్భంలో హాజరుగా ఉన్నాడు.

సర్ ఓవెన్, లియాఖతాలీలు కలుసుకోవడం యిది మూడవ పర్యాయం. అయితే కాశ్మీర్ వ్యవహారాలను వీరు ఉభయులు చర్చించడం యిదే మొదటిసారి. వాషింగ్టన్‌లోని పాకిస్తాన్ రాయబారి ఇస్పహానీ, లియాఖతాలీకి సహాయమిచ్చినప్పుడు ఒకసారి, ఆ తరువాత సమితి కార్యాలయాన్ని పాకిస్తాన్ ప్రధాని సందర్శించినపుడు వారితొలుసారి డిక్సన్ లియాఖతాలీని కలుసుకొన్నాడు.

ఇరువురు లియాఖతాలీతో సంభాషణ ముగించుకొని, సర్ ఓవెన్ డిక్సన్, "ఇండియా భవనానికి" వెళ్ళి, సమితి భారత ప్రతినిధివర్గ తాత్కాలిక నాయకుడైన గోపాలస్వామిని కలుసుకొన్నాడు. ఇప్పటి కార్యక్రమాన్నిబట్టి ఓవెన్‌డిక్సన్ వచ్చే వారాంతంలో భారతఖండానికి బయలుదేరవచ్చునని తెలుస్తున్నది.

సర్ ఓవెన్‌డిక్సన్ భారతదేశ ప్రధాని, [illegible] వాయిదాపడ్డ చర్చలు వాయిదాపడ్డ చర్చలు [illegible] కమ్యూనిజంకు స్థానం లేకుండా చేయడం అవసరమని కూడా సంవత్సరాలక్రితం భారతదేశంవచ్చి [illegible]

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌నుగురించి

రెండు గంటలు ఉపన్యాసం దంచితే "అయ్యా మా వూరు హేడ్ కానిస్టేబును ఎప్పుడు బదిలీచేస్తారు" అని అడిగారు గుర్రం బండివాడు గిరీశాన్ని.

కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డప్పుడ్నుంచీ దేశం అంతటా ఈ గుర్రంబండివాడి మనస్తత్వం ప్రబలింది అంటారు మన మంత్రులు. వారి ప్రతినిధులు.

"బాత్తిగా మన వాళ్లకి 'హార్స్ సెన్సు' లేకపోవడమే దీనికి కారణం. ఏ మాత్రమైనా ఉంటే గుర్రంపందాలు ఎత్తివేయమంటారూ? ఏమీలేదు కాబట్టే కమ్యూనిస్టులకు న్యూసెన్సు వాల్యూ అయినా ఉంటున్నది" అని ఏ మున్షీజీ లాంటి 'న్యాయకోవిదులో' వాదించవచ్చు.

అసలు ఏ సెన్సూలేక పోవడం వల్లనే లైసెన్సుల గొడవ ఎక్కువైంది అని కొందరు విదుషులు ఎదురువాదించినా వినేవారేరి?

అధవా ఎవరైనా వింటే-వారు.

"ఎవరికీ ఏసెన్సు లేనప్పుడు ఒక లైసెన్సు అయినా సంపాదించడం మంచిదికాదా?" అని అంత విదుషులూ పేన్ను కుక్కినట్లు పక్కివేస్తారు!

"స్వాతంత్ర్యం అంటే అయినవారూ, కాని వారూకూడా 'లైసెన్సు' అని అపార్థం చేసుకోవడమే ఈ అనర్థాలన్నింటికీ కారణం" అని కల్లూరు సుబ్బారావుగారు విజయవాడ బహిరంగ సభలో బాహాటంగా, ఘాటుగా ఉద్ఘాటించారు.

నెత్తిన నోరు పెట్టుకొని ఎంత మొత్తుకున్నా విషయం విని అర్థం గ్రహించగల వాళ్లు ఎంతమంది ఉన్నారూ?

నోరు నెత్తికి రావడంవల్ల, కళ్లు వెనక్కిపోయి ముందు జరుగుతున్న వ్యవహారాలే గ్రహింపుకు రావడంలేదని యథార్థం తెలిసిన విదుషీమణులు ఘోషించినా "ఇదంతా విదూషక వ్యవహారం. ఎవరెన్ని చెప్పినా ప్రజలు మళ్ళీ కాంగ్రెస్‌కే పట్టం కడతారు" అని మన ముఖ్యమంత్రి కుమారస్వామి రాజాగారు అన్నివాదనలనూ తోసిరాబన్నారు.

'ఆట కట్టింది' అని అయ్యదేవర కాళేశ్వరరావుగారు సంతోషభరితమైన ఒక స్వల్ప ప్రకటన చేయవచ్చును. కాంగ్రెస్ గెలుపు విషయంలో ముఖ్యమంత్రి అభిప్రాయాలే తమ అభిప్రాయాలూ అని వైవారికి ఒక దీర్ఘ లేఖ వ్రాయవచ్చును.

"కాంగ్రెసే గెలుస్తుంది అని కాంగ్రెస్ వాళ్ళే చెప్పుకోవడం కేవలం అహంభావం అన్ని అనర్థాలకూ ఇదే అసలు కారణం" అని ఢిల్లీలోని ఏ ఆచార్య శ్రీతులనిగారో హైకమాండ్ చెవులో ఉపదేశించవచ్చు.

తాటివెట్టు ఎక్కేవాడుంటే తల తన్నేవాడు అక్కడే ఉంటాడు!

రాజకీయ మేజువాణి

ఉపదేశాలు చేసేవారికైన ఆదేశాలు ఇచ్చేవారు ఉండనేఉంటారు.

మొట్టమొదటే వరమీయని వేల్పు మ్రొక్కితే వరమిస్తాడా? అలాగే ఆదేశాలు ఇస్తేనే ఏమీ కాని రోజుల్లో ఉపదేశాలు వినిచేస్తయ్యా?

అయితే "ఏదైనా డిపిరట్టీ వచ్చినప్పుడు ఒక తస్సావేస్తే అది బ్రహ్మభేద్యంగాఉండాలి. బొలిటీషన్ అంటే మరేదైనా అనుకున్నావ్?" అన్నాడు గిరీశం.

మన నాయకులంతా పొలిటీషియన్లేగా! కాబట్టే ప్రతిదీ ఒక క్లిష్ట సమస్యగా చేసి ఆకర వాత ఒక తస్సా వేయడానికి చూస్తుంటారు. అలా అలవాటైంది కాబట్టే "అసలు భావాలే లేవనిగదా అందరూ ఆక్షేపిస్తున్నారు? ఆలాంటప్పుడు అహంభావం ఎక్కడ్నుంచివస్తుంది?" అని ఆచార్య శ్రీతులసీగారి సూత్రాన్ని చీల్చి చెండాడేస్తున్నారు నాయకులు.

"అయితే మనకున్నది 'అహం' మాత్రమే అంటారు. నిజమే! తనకు మాలిన ధర్మం మొదలు చెడ్డబేరంగదా. ముందు మన సంగతి చూచుకొనిన తరువాత పక్కవారి సంగతి వివారిద్దాం."అంటారు ప్రతికూల పక్షంపక్కన కూర్చున్నవారు!

ఇదంతా చూచిం తరువాత-ఎక్కడ బయల్దేరిన చివరికి ఎవరిదగ్గరికి వారే రావడం-భూమి గుండ్రంగా లేదనడం ఎలా?

అంతా గుండ్రంగా ఉండబట్టే గుర్రందారి గుర్రాంది; బండిదారి బండిది; తోలేవాడిదారి తోలేవాడిదీ అయిందేమో?

ఎవరిది ఏదారి అయితేనేం: భూమి గుండ్రంగా ఉన్నంతవరకూ చివరికి అంతా ఒక చోటకి చేరాల్సిందే! ఆ ధైర్యంతోనే కళా వెంకట్రావుగారు ఆంధ్రైక్యతకు తన శక్తి, యుక్తులన్నింటినీ వినియోగిస్తా మన్నారు!

"వైరాగ్యం సర్వరోగనివారణి" అనేవాళ్ల అంతా ఒకచోటకిచేరడం అంటే ఆంధ్రైక్యత కాదనీ, అది లింగైక్యం కావడమే అనీ వాదించవచ్చు!

లౌక్యంలేక పోవడంవల్ల అనే మాటలివి. లౌక్యంగురించి విరాగులు కేం తెలుస్తుంది? ఏ రామప్పపంతులో చెప్పాలి; "లౌక్యంఅంటే ఏమనుకున్నావ్? అసాధ్యాలు సాధ్యం. సాధ్యాలు అసాధ్యం చేయడమే."

ఆ మాత్రం సామర్థ్యం ఉంటేగాని పొలిటీషన్‌కాదు. "అప్పుడప్పుడు ఒపీనియన్సు చేంజి చేస్తుంటేగాని పొలిటీషన్ కాడోయ్" అన్నాడుగదా గిరీశం.

అందుకే అయి ఉండచ్చు ఈ మధ్య నే కెనడా పార్లమెంటు స్పీకర్డు "పొలిటీయషన్" అనే మాట శాసనసభ సభ్యతకు తగి ఉండలేదని రూలింగ్ ఇచ్చారు.

అంటే పార్లమెంటులో పొలిటిక్సుకేగాని పొలిటీషియన్లకు స్థానంలేదనే కావచు; కాకపోతే వెంకట్రావుగారు "కాంగ్రెస్ వర్గాల లాటికి మంత్రివర్గ వ్యవహారాలకూ ఏమీసంబంధంలేదు" అని ఎందుకు అంటారు?

మంత్రివర్గ వ్యవహారాలు పొలిటిక్సుపై సంబంధించింది. 'పవర్ లేక పొలిటిక్సులేవు' అన్నారుగదా అబ్బారి సత్యనారాయణరాజుగారు.

అలాగే కాంగ్రెస్‌వర్గాలరాజీ పొలిటీషియన్లకు సంబంధించింది.

అయితే మన పొలిటీషియన్లకు పొలిటిక్సుతో నిమిత్తంలేదన్నమాట! వీరికి కావల్సింది విత్తమే! కాబట్టే ఈ కరువుకాలంలో అందరూ పొలిటీషియన్లు కావాలనుకుంటున్నారు.

కరువులోనే వస్తుంది అధికమాసం! ఆ విషయం గ్రహించక మన ముఖ్యమంత్రి "ఎన్నికలు అనేసరికి కుక్కగొడుగులల్లే పుట్టుకువస్తున్నయ్ పార్టీలు" అన్నాడు.

ఎన్నికలు అనేసరికి కుక్కలకైనా గొడుగులు దొరకకున్నయ్‌గాని తిరుపతిగవిని దాటడమే లేదు అంటారు తిరుపతి శ్రీ వైష్ణవులు. దేవస్థానం కమిటీవారు దేవుడికి ఏమీ చేయక ఎవరైనా మంత్రులో, వేరే ఎవరైనా పెద్దలో వస్తారంటే విపరీతంగా వ్యయంచేస్తున్నారు అని వీరొక సభచేసి తీర్మానించారు.

దేవుడు వరమిచ్చినా తాను వరమివ్వని పూజారి దేవుడుకంటే గొప్పవాడుగదా! మన కాంగ్రెస్ దేవుడికి. మన మంత్రులేగదా పూజార్లు!

తిరుపతి శ్రీ వైష్ణవులు ఈ చిదంబర రహస్యాన్ని గ్రహించక హాస్యాస్పదమైన తీర్మానంచేసి చాలా అలౌకికంగా వ్రవర్తించారు!

మన పొలిటీషియన్లూఅంతా శ్రీవైష్ణవులే....

ఉన్న లౌక్యాన్ని కాస్తా లౌకిక ప్రజారాజ్యాన్ని స్థాపించడానికి అర్పించారు. తత్ఫలితంగా లౌక్యంలేని పొలిటీషియన్లు అయినారు. రాజ్యాంగాన్ని అమలుచేస్తున్న మంత్రులు అందులోని లౌక్యాన్ని గ్రహించి వ్యవహరిస్తున్నారు.

"దటీజ్ పొలిటిక్స్"

స్వేచ్ఛావిహారి

అంతరంగిక రాజకీయాలకు అంతర్జాతీయరాజకీయాలకూ ఈనాటి సన్నిహిత సంబంధం

లండన్ విందులో అట్లీ ఎచిసన్ల ప్రసంగాలు

లండన్, మే 10: స్వతంత్ర రాజ్యాల మధ్య సహకారం, సయోధ్య, వీటితోపాటు జాతీయమైన కొన్ని హక్కులను త్యాగం చేయడం ప్రపంచశాంతి సాధించడానికి అవసరమని 'పిల్‌గ్రిమ్స్' విందు సందర్భంలో మాట్లాడుతూ అమెరికా విదేశాంగమంత్రి అచిసన్, బ్రిటిష్ ప్రధాని అట్లీ, కన్సర్వేటివ్ నాయకుడు లార్డ్ సాలిస్‌బరీలు ఉద్ఘాటించారు.

అట్లీ తన ఉపన్యాసంలో సుప్రరాజకీయాల రోజులు పోయినాయని, అంతర్జాతీయ రాజకీయాలకు అంతరంగిక రాజకీయాలకు ఈ రోజుల్లో దగ్గరసంబంధం వున్నదని అన్నారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో ఏమిజరిగితే, దానియొక్క ఫలితాలు ఇతర ప్రజాస్వామ్య రాజ్యాలలో గూడా ప్రతిఫలిస్తున్నవని, దీన్ని బాగా గ్రహించి జాగ్రత్త పడవలసిన అవసరం ప్రజాస్వామ్య రాజ్యాల భాగ్యతగా కనిపిస్తున్నదని ఆయన చెప్పారు. ఇట్లా గ్రహింపుకుల్లి లేనే తప్ప ప్రజాస్వామ్య పద్ధతికి బ్రతుకులేదని అట్లీ ప్రధాని స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్య పద్ధతిని రక్షించడం అనేది ఒక సాహసానికి పూనుకోవడం వంటిది. ఇందులో ఏరాజ్యమూ గూడా స్వార్థపరత్వాన్ని ప్రదర్శింపచేసే అర్థం లేదని ఆయన హెచ్చరించారు.

ప్రజాస్వామ్య రాజ్యాలమధ్య ఐకమత్యం చెడిపోరాదన్న భావాన్ని సాలిస్‌బరీ ప్రభువు నిలబెట్టారు. పశ్చిమ రాజ్యాలమధ్య సన్నిహితమైన సంబంధాలు ఏర్పడాలి. అన్నింటికంటే ముఖ్యమైనది ఇంగ్లీషు మాట్లాడే ప్రజల ఐక్యత అని ఆయన అన్నారు. అట్లాచేసిన నాడే యుద్ధాన్ని పరిహరించడం సాధ్యమౌతుందని ఆయన అన్నారు.

అమెరికా విదేశాంగ మంత్రి అచిసన్ పశ్చిమరాజ్యాలవారు శాంతిని సాధించాలంటే జాతీయమైన హక్కులను కొన్నింటి నివదులుకోక తప్పదని ఉద్ఘాటిస్తూ, పశ్చిమ జర్మనీ మంచిదో, చెడ్డదో, పశ్చిమ రాజ్యాలతో చేతులు కలపవలసి వుందని సూచించారు.

ఆయన ఉపన్యాసం ఇది. నేడు ప్రజాస్వామ్యరాజ్యాలు ఒక అగ్నిపరీక్షలో పడ్డాయి పూర్వం ఇంతటి అగ్నిపరీక్షను ఈ రాజ్యాలు ఎదుర్కొని వుండలేదు. ఇందులో అపాయం వుంది. మనస్సును కష్టపెట్టే శక్తివుంది. అయినా మనం ఈ పరీక్షను సవ్యంగా ఎదుర్కొనగల మన్న స్థైర్యం నాకువుంది.

మనం శాంతిని సాధ్యమనుకుంటున్నాముగాని, యుద్ధాన్ని ప్రేమేద్దామను కోవడంలేదు. కాని ఈ సమయములో రెండు ముఖ్యమైన విషయాలు మనం విస్మరించలేనివిగా వున్నాయి. ఈ రెండు గూడా మన సహనశక్తికి గీటురాళ్ళవంటివి అవగలవివుంది. మన భావాలకు, [illegible] అని ఎంత విరుద్ధంగా [illegible] చిన్నాచాటితో మనం స్పర్థకుపోకతప్పదు.

అందులో మొదటిది మన ఆర్థిక విషయాలకు సంబంధించింది. అనేక కారణాలవల్ల మన అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలలో హెచ్చుతగ్గులు ఏర్పడ్డాయి. వీటిని సర్దుబాటు చేయడానికి మనం తీవ్రముగా కృషిచేస్తూనే వున్నాం.

ఈ ప్రయత్నంలో కొంతవరకు మనం విజయులమయ్యామనే చెప్పవలసి ఉంది. కాని ఇప్పటి వరకు జరిగిన కృషితో ఈ సమస్య పూర్తిగా పరిష్కారంకాదు.

ఈ హెచ్చుతగ్గులను సర్దుబాటుచేయడానికి మార్షల్ పథకం కొంతవరకు తోడ్పడింది. అసలు అందుకే అది సంతరించడంగూడా జరిగింది. దాని పనిని అది సక్రమంగా నిర్వహిస్తున్నది.

కాని ఇంకా చాలా సర్దుబాట్లు జరుగవలసి ఉన్నాయి. ఏదేశానికి ఆ దేశం, స్వశక్తితో అమిగిలిన అంతరాన్ని సర్దుబాటుచేసుకోగల్గితే, అంతకన్నా సంతోషించవలసిందిలేదు. కాని అట్లా సర్దుబాటు చేసుకోవడం అసాధ్యమైతే మనమంతా స్వాధీనమానాన్ని వదలి, జాతీయమైన కొన్ని హక్కులను వదులుకోవలసి ఉంటుంది అందుకు ఈ రాత్రే మనం సంసిద్ధులం కావాలి.

రెండోవిషయం పశ్చిమ జర్మనీని గూర్చింది. పశ్చిమ జర్మనీ ప్రజలు మధ్యవాళ్లే అన్నసంగతిని మనం విస్మరించరాదు. మంచికివచ్చిందో, ఇది చెడ్డకు వచ్చిందో, వారు మనలో ఒకరన్న విషయం సుస్పష్టంగా ఉంది.

పోతే, జర్మనీ తీసుకు తానై, ఏసమస్యలను పరిష్కరించుటలేని స్థితిలో వుంది. అందువల్ల జర్మనీకి, ఇతర పశ్చిమ రాజ్యాలకు అతి సన్నిహితమైన సంబంధాలు ఏర్పడవలసిన అవసరంకల్గుతున్నది.

అల్లూరులో 55 వేల రూపాయల సొమ్ము చోరీ

నెల్లూరు, మే 10: ఇక్కడికి 18 మైళ్ళ దూరంలో కోవూరుతాలూకాలో ఉన్న అల్లూరుగ్రామంలో ఎ. రమణారెడ్డిగారి ఇంటిలోనొంగలుపడి అత్యాశ్చర్యకరంగా ఇనపపెట్టెను తెరిచి నగలతోసహా 55 వేల రూ॥ల సొమ్మును తస్కరించారు.

లొంగిపోయే తిరుగుబాటు దార్లకు బర్మా ప్రభుత్వం షరతులు

రంగూను, మే 10: తమకు తాము లొంగిపోయే తిరుగుబాటు దార్లను క్షమించే షరతులను బర్మా ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఈషరతులు గత మార్చిలో కరెను తిరుగుబాటు దార్లకున్నూ, పరారీ అయిన ప్రభుత్వోద్యోగులకూ ఇవ్వబడినవి. అయితే ఈ సారి మానభంగాలూ, దోపిడీలూ, హత్యలూ క్షమించబడవు. లొంగిపోయిన దేశద్రోహులపై చర్యతీసుకొనే అధికారం ప్రభుత్వం ఉంచుకొంటుంది.

ఈ వుత్తరువు రక్షణశాఖలవారికీ, పోలీసులకూ, యూనియన్ మిలిటరీ పోలీసులకూ, ఇతర ప్రభుత్వోద్యోగులకూ, సాధారణ పౌరులకూ వర్తిస్తుంది. ఈ వుత్తరువు ప్రభుత్వం ఎప్పుడుగాని, ఏ ప్రాంతంలోగాని ఉపసంహరించవచ్చు.

తమ వద్దగల సమస్త ఆయుధాలతో లొంగుబాటు చేసేవారి నిర్దిష్టసిబిలు అక్రమాలు పూర్తిగా క్షమించబడతవి. ఇతర దోషాలపై శత్రు విధించేటప్పుడు వీరు లొంగిపోయినారన్న విషయం వీరికి సుముఖంగా ఉండగలదు.

ఈ యేడు మే 25 అనంతరం చేయబడే అక్రమాలేవీ క్షమించబడవు. తిరుగుబాటు దార్ల సంస్థలో నామమాత్ర సభ్యుడుగా ఉండడం ఒకటే క్షమించబడుతుంది.

ట్రిగ్వీలీ సామరస్య సాధన ప్రయత్నం

పార్లమెంటు కార్మిక సభ్యుల ప్రశంసా తీర్మానం

లండన్, మే 10: ప్రాక్ పశ్చిమాలకు సామరస్యం కుదర్చటానికి ట్రిగ్వీలీ చేస్తున్న ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ పలువురు కార్మిక సభ్యులు నేటి రాత్రి పార్లమెంటులో ఒక తీర్మానాన్ని దాఖలు చేశారు.

సర్వసేనాని కరియప్ప లండన్ ప్రయాణం

న్యూఢిల్లీ, మే 10: సామ్రాజ్య సైనిక శాఖా ప్రధానాధికారుల వార్షిక విశ్వాసములకుగాను భారత సర్వసేనాధిపతి జనరల్ కే. ఎమ్. కరియప్పగారు మే 16 వ తేదీన బ్రిటనుకు బయలుదేరి వెళ్లుచున్నారు. మేజర్ జనరల్ తిమ్మయ్య మేజర్ జనరల్ తారాసింహగారలు సర్వసేనాపతి నమగమించెదరు. 15 రోజులలో వారు తిరిగివత్తురని తెలియుచున్నది.

కడపలో అగ్నిప్రమాదం

70 వేలదాకా నష్టం

కడప, మే, 10: నిన్న మధ్యాహ్నం యిక్కడి ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం సంభవించి చుట్టుప్రక్కలనున్న 56 ఇండ్లు దహనమైపోయినవి. నష్టం 70 వేల రూపాయలదాకా ఉండవనని తెలుస్తున్నది. నష్టపడ్డవారికి కొయ్యసామాను, యన్ లు ఉచితముగనిచ్చుటకు ఏర్పాటుచేయబడింది.

వెల్లూరు యం. యల్. ఎ. మరణం

మదరాసు, మే 10: శ్రీ వి. టి. కన్నప్ప మొదలియార్ యం. యల్. ఎ. నిన్నరాత్రి కాట్పాడీ స్వగృహములో మరణించినట్లు తెలిశ నాడు కాంగ్రెసు కార్యాలయమునకు చేరిన వార్తవల్ల తెలిసింది.

బ్యాంకర్, వర్తకుడు అయిన మొదలియార్ సుదీర్ఘకాలం జనరల్ రూరల్ నియోజకవర్గమునుండి మదరాసు శాసన సభా సభ్యుడుగ ఎన్నికలయినారు. వీరు ఉత్తర ఆర్కాటుజిల్లా ప్రముఖ కాంగ్రెసువాదులలో ఒకరుగను తెలిశనాడు కాంగ్రెసు సభ్యులుగ యుండిరి.

న్యూఢిల్లీ, మే 10: కార్మికుల ఆరోగ్య భీమాపథకాన్ని జూన్ నెలలో ఢిల్లీ, కాన్పూరులలో అమలు జరిపే సావకాశం కన్పిస్తున్నదని భారత కార్మికమంత్రి శ్రీ జగ్‌జీవనరాం నేడు పార్లమెంటులో చెప్పారు.

కార్మికుల భీమా కార్పొరేషన్ సన్నాహాలు ప్రారంభిస్తూ, ఈ పథకం అమలులోకి వచ్చిన రెండు సంవత్సరాలలో దాదాపు 2/3 వంతులు ఫ్యాక్టరీ కార్మికులపట్ల అమలు పరిపబడుతుందని ఆయన చెప్పారు.

ముందు ఢిల్లీ, కాన్పూరులలో, తరువాతి క్రమశిక్షణ అన్ని ప్రాంతాలలోను ఈ పథకాన్ని అమలు జరిపిస్తామని ఆయన అన్నారు.

కార్మికులకు, యజమానులకూడా ఈ పథకం అమలు జరపడానికి తోడ్పడాలని ఆయన ఈ సందర్భంలో ఒక [illegible]

కొచ్చిన్‌కు సర్దార్ పటేల్ ప్రయాణం

ప్రముఖుల వీడ్కోలు

బొంబాయి, మే 11: ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేలు ఈ వేళ ప్రొద్దున భారతీయ నౌకాదళ నౌక అయిన "ఢిల్లీ"మీద బొంబాయినుంచి కొచిన్‌కు బయలుదేరారు. సర్దార్ పటేలుతో కూడా ఆయన కూతురు మణిబేన్ పటేలు కార్యదర్శి వి. శంకర్ ప్రభృతులు వస్తున్నారు.

నౌక ఎక్కేముందు భారతీయ నావికదళం ఉప ప్రధానికి గౌరవార్థం సైనిక నిన్యాసం చేసింది.

బొంబాయి హోం శాఖా మంత్రి మొరార్జీదేశాయి, స్థానిక నావిక కార్యాలయ అధిపతి హెచ్. ఆర్. జోన్స్, జి. డి. బిర్లా ఉప ప్రధానిని సాగనంపారు.

సర్దార్ పటేలు బొంబాయికి తిరిగి మే 18 న వస్తాడు; ఆతర్వాత ఈ మాసాంతంవరకు బొంబాయిలోనే నివశిస్తారు. భారతీయ నౌకాదళసేనాని జి. బార్నార్డ్ గారు సర్దార్ పటేలుకు సర్వసైనిక మర్యాదలతో స్వాగతమిచ్చి ఓడమీదికి తీసుకొనివెళ్లారు. రేవు ప్రాంతమూ కేలోగా "ఢిల్లీ" కొచిన్ రేవుకు చేరుకుంటుంది.

సర్దార్ పటేల్‌తో మున్షీ సంప్రతింపులు

బొంబాయి, మే 10: కేంద్ర మంత్రివర్గంలో మంత్రిగా నిర్దేశింపబడిన కె. ఎమ్ మున్షీ లండన్ నుంచి యిక్కడకు రాగానే బిర్లాభవనానికి వెళ్లి సర్దార్ పటేలును కలుసుకుని చాలాసేపు సంప్రతింపులు సాగించారు.

మంత్రులు తమకు ప్రత్యేకింపబడిన శాఖలగురించి ప్రశ్నించగా కె. ఎమ్. మున్షీ యింకా అవిషయంలో నిర్ణయం ఏమీ జరగలేదనీ, న్యూఢిల్లీలో పండిత నెహ్రూతో తాము సంప్రతింపబోతున్నామనీ, అప్పుడు వారితో ఈవిషయం సంప్రతించగలమనీ చెప్పారు.

కె. ఎమ్ మున్షీ నెహ్రూ లియాకతాలీ ఒడంబడికను గురించి ప్రసంగిస్తూ ఈఒడంబడిక జరిగినప్పుడు తాము వాషింగ్టనులో ఉన్నామనీ, ఇది అక్కడి వారికందరికీ చాలా ఆనందం కలిగించిందనీ, అక్కడి వారు భారత నాయకుల రాజకీయాభిజ్ఞతకు మెచ్చుకొన్నారనీ చెప్పారు.

రాష్ట్రకాంగ్రెస్ సంఘ తీర్మానాలు

(1 వ పేజీ తరువాయి)

ఆపన్నమైనది. ఈ ఉపద్రవము ఎరుగ్గొనతగిన తాహతు, శాంతి భద్రతలకు కాపాడుబలము రాష్ట్ర ప్రభుత్వమునకు లేదని భావించుచు యూనియను ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వమునకు తోడ్పడి, రాజకీయ పరిజ్ఞానము గలిగి సైనిక యుక్తులతో ప్రజా ప్రభుత్వమును ధిక్కరించుచున్న కమ్యూనిస్టులను సైనిక సహాయముతో కూడిన పోలీసు చర్యతో అణచి వేయవలెను."

కాళేశ్వర రావుగారి సవరణకు అంగీకారం

తరువాతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు "ప్రస్తుతపు మంత్రివర్గమును రద్దు చేసి గ్రూపులకు అతీతమైన సమర్థమైన మంత్రివర్గమును ఏర్పరచవలెనని" తీర్మానప్రతిపాదించిన సవరణ అంగీకరించబడెను.

మదరాసు ఆంధ్రజిల్లా కాంగ్రెస్ అత్యవసర సమావేశం

మదరాసు, మే 11: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారి ఉత్తర్వు ననుసరించి ఎలెక్షన్ ఆఫీసర్లనియమించుటనిమిత్తం ఆంధ్రజిల్లా కాంగ్రెసు అత్యవసర సమావేశము 12 తేదీ శుక్రవారం సాయంత్రం 5 గం జిల్లా కాంగ్రెసు కార్యాలయములో జరుగునని కార్యదర్శి డా॥ కె. వి. స్వామి ప్రకటించుచున్నారు.

పంచాయతీదార్లు నిలబడవలసినవారు తమ నామినేషను ఫారములను 15 తేదీలోగా రిటర్నింగు ఆఫీసర్లకు అందజేయవలెనని యు ఈ ఎన్నికకు సంబంధమైన అవసరమైన సమాచారమును జిల్లా కాంగ్రెసు కార్యాలయములోగాని, కార్యదర్శి పండితగారి తెలు [illegible]

'రాష్ట్రప్రభుత్వాల నిర్మాణకార్యక్రమవ్యయం ఇంకా తగ్గితీరాలి'

"ఆసియాప్రజలశాంతియుత అభివృద్ధిసాధనే మాలక్ష్యం"

పాకిస్థాన్ విధానాన్ని వివరిస్తూ చికాగోలో లియాకతాలీ ప్రసంగం

చికాగో, మే 11: పాకిస్తానుప్రధాని నేషిక్కడ చికాగో వికేసంబంధాల మండలి ఎదుట, వాణిజ్య పారిశ్రామిక సంస్థయెదుట ప్రసంగించుతూ, ఆసియా సుస్థిరంగా ఉండటమే, ఆసియా ప్రజలు శాంతియుతంగా అభివృద్ధికావటమే పాకిస్తాను లక్ష్యమనీ, అట్టి అభివృద్ధికి భంగంకలిగించే విచ్ఛిన్న శక్తులను పాకిస్తాను సహించదనీ చెప్పాడు.

పాకిస్తాను విదేశీ విధానం గురించి మాట్లాడుతూ అన్నేయాసియా, మధ్యప్రాచ్య సంఘటనలపట్ల పాకిస్తాను శ్రద్ధ వహిస్తుందని ఆయన అన్నాడు.

"బర్మాలోని ఛాకిన్‌నూ ప్రభుత్వంతో మాకు స్నేహ సంబంధాలున్నవి. ఇండోనీషియా ప్రజలకూ, మాకూ మతి సామ్యం ఉన్నది. జపాను ఆర్థిక స్థితి త్వరలో చక్కబడాలని మా కోరిక. మధ్యప్రాచ్య శాంతి, అభివృద్ధులు పట్ల కూడా మాకు ఆసక్తి ఉన్నది. ఏమంటే మాకూ మీకూ రాజకీయ, సాంస్కృతిక, సిద్ధాంత సంబంధాలున్నవి" అని ఆయన తెలిపాడు.

ఇండియాతో సంబంధాలు

ఇండియా పాకిస్తానుల సంబంధాలను గురించి మాటాడుతూ, తగాదాలను అతిశాంతియుత న్యాయమార్గాలలో, అనగా పరస్పర చర్చల ద్వారా గాని, మధ్యవర్తిత్వం ద్వారా గాని, పరిష్కర్తృత్వం ద్వారా గాని పరిష్కరించుకోవడానికి పాకిస్తాను ఎల్లప్పుడు సంసిద్ధంగా ఉంటుందని లియాకతాలీ చెప్పాడు.

కాశ్మీర్ తగాదా గురించి ఆయన ఇలా అన్నాడు.

"ఈ సమస్యను ప్రపంచం పూర్తిగా అవగాహన చేసుకొని, పాకిస్తాను దృక్పథం అర్థం చేసుకొన్న కొద్దీ ఈ సమస్యను ప్రజా స్వామిక విధానంలో పరిష్కరించడానికి విశేష కాలం పట్టదని మేము పూర్తిగా ఆశిస్తున్నాము."

పాకిస్తానుకు శాంతి అత్యవసరమని చెబుతూ పాకిస్తాను ప్రధాని లియాకతాలీఖాన్, పాకిస్తాను అవతరణకు ఇండియాలోని కొన్ని వర్గాలవారు మొదటి నుంచి విముఖులుగా ఉంటున్నారని అన్నాడు. "వారు ప్రబలమైన అరమరలతోనే పాకిస్తాను వ్యవస్థాపన ఆమోదించారు. మా మటుకు మాకు ఇండియా స్వతంత్రం కావడం ఆనందంగానే ఉన్నది. పాకిస్తానులో ఎవరికి మరొకలాటి అభిప్రాయంలేదు. కనుక పాకిస్తాను తన ప్రాదేశిక సుస్థిరతనూ, అంతర్జాతీయ హక్కులనూ అతి ముఖ్యంగా భావిస్తుందని స్పష్టమవుతున్నది. పాకిస్తానుకు ఇతరుల స్వాతంత్ర్యాభిలాషలను భంగం చేసే ఆలోచన గాని ఇచ్ఛగాని ఎన్నడూ లేదు" అని ఆయన అన్నాడు.

పాకిస్తాను ప్రధాని భారమైన రక్షణ ఖర్చు గురించి మాట్లాడుతూ, ఇండియా పాకిస్తానులకు మధ్య పరస్పర విశ్వాసం హెచ్చినకొద్దీ తాము తమ శక్తులను ఉత్పత్తి అభివృద్ధులకు వినియోగించగలుగుతామన్నాడు.

ఇటీవలి ఇండియా పాకిస్తాను ఒడంబడికలను లక్షలాది ప్రజలు ఆదరించారనీ, అది అనుకూల జరిగినట్లయితే ఉభయ దేశాలలోని ప్రజల భయాందోళనలు చాలావరకు నివృత్తి అవుతాయనీ ఆయన తెలిపాడు.

పశ్చిమరాజ్యాల కర్తవ్యం

పశ్చిమ రాజ్యాలనుండి పాకిస్తాను రెండులాభాలు ఆశిస్తున్నదని లియాకతాలీ చెప్పాడు. ఒకటి, అవి ప్రపంచశాంతిని కాపాడాలి. రెండు, వెనుకబడిన దేశాలకు తమ అనుభవంతోనూ, విజ్ఞాన వైపుణ్యాలతోనూ సహాయపడాలి.

"నిజానికి ఈ రెండూ కలిసి ఒకే లక్ష్యం. ఎందుకంటే, ప్రపంచంలో ఇంత ఆర్థిక వ్యత్యాసం ఉంటూండగా శాంతిని కాపాడడం కుదుర్చుట్టం. ముందుకు వచ్చిన దేశాలు ఔదార్యంతో తమ వైశిష్ట్యాలను సుస్థిరపరిచే గాని ఈ ఆర్థిక వ్యత్యాసం తొలగి ప్రపంచం యుద్ధ ప్రమాదంనుంచి బయటపడడం కూడా అనుభవ్యమే.

"వెనుకపడిన దేశాలు స్వయంకృషితో, సర్వ రాజకీయ, ఆధ్యాత్మిక శక్తులను కూడగట్టాలని మేము గుర్తించక పోవడంలేదు," అని లియాన అన్నాడు.

పాకిస్తాను అవతరణలో ఎదురైన చిక్కులను గురించి మాట్లాడుతూ ఆయన, "విభజనానంతర సమస్యలను మేము తరించినది అనుభవంతో కాదు, నైపుణ్యంతోనూ కాదు. మాకు రెండూ లేవు. ప్రజల దీక్షా, దేశభక్తి మమ్ము రక్షించినవి. ఇప్పటికీ ఇదేమాకు రక్షగా ఉన్నది" అన్నాడు.

ఆసియా ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నదని చెబుతూ లియాకతాలీ, "అమెరికాలోని స్త్రీపురుషులు ఆసియా సమస్యలను గురించీ, ఆసియా భవిష్యం గురించి చూపిన శ్రద్ధనాకెంతో ఆనందం చేకూర్చింది. మేముకూడా, ఆసియాలో శాంతి స్థిరత్వాలు ఏర్పడితేగాని ప్రపంచానికి శాంతి స్థిరత్వాలుండవని విశ్వసిస్తున్నాము" అన్నాడు.

"వచ్చాడు, చూచాడు, జయించాడు"

అమెరికాస్టేటు శాఖవారు పాకిస్తాను ప్రధానిరాక బాలావిజయవంతమయిందన్నారు. పత్రికలవారు, రేడియోవారు ఆయన శాంతినీ, స్నేహభావాన్నీ, నిష్కాపట్యాన్ని చూసి ముగ్ధులైనారు.

లియాకతాలీ దంపతులు అమెరికా రాజధాని నగరానికి "వచ్చారు, చూశారు, జయించారు" అని ఒక ప్రముఖవాషింగ్టను పత్రిక వ్రాసింది.

అయితే లియాకతాలీ న్యూయార్కులో విందు సందర్భంలో మాట్లాడుతూ తాను వచ్చినమాటా, చూసినమాటా నిజమేగాని, జయించడానికి బదులు, అమెరికావారి ఆతిథ్య మర్యాదల చేత జయించబడ్డానని ఛలోక్తిగా చెప్పాడు.

న్యూయార్కు పత్రికావిలేఖరుల గోష్ఠిలో, ప్రొక్ష్చిమాల మధ్య సామరస్యం తీసుకొనిరావడానికి కృషిచేస్తారా అని ఎవరో అడగగా, "ఉట్టికెక్కలేనమ్మ స్వర్గానికెట్లా ఎక్కుతుంది?" అనేభావం గల పద్యాన్ని సామెత సమాధానం చెప్పాడు లియాకతాలీ.

"స్వర్గమంటే మాస్కో అని మీ అభిప్రాయమా?" అని మరొకడు అడగగా లియాకతాలీ తడుపుకోకుండా, "అమెరికాయే స్వర్గమనుకుంటాను," అన్నాడు, అందరూ నవ్వారు.

ఆయనకు ఏమాత్రమూ తీరికలేనప్పటికీ ఒక నాడు పాయం కాలంపీలు చేసుకొని బ్రాడ్వేలో ఆడుతున్న "సౌత్ పెసిఫిక్" అనే సంగీత నాటకం సందర్శించాడు. ఈ హాలుకు టిక్కెట్లు సెలముందుగానే కొనుక్కోవాలి.

వెస్టు పాయింట్ మిలిటరీ ఎకాడమీలో చిన్నతప్పులకు శిక్ష అనుభవించే 800 మంది సైనిక విద్యార్థులను క్షమించమని సూపర్నెంటును లియాకతాలీ కోరడం చాలా ప్రశంసా పాత్రంగా భావించబడింది.

అమెరికా, పాకిస్తాను జెండాలు అలంకరించిన కారులో పాకిస్తాను ప్రధాని జనసమ్మర్ద ప్రాంతాలలో సహితం గంటకు 50 మైళ్ల వేగాన వెళ్ళారు. ఆయనవెంట ఆరుగురు పోలీసులు మోటారుసైకిళ్లమీద ట్రాఫిక్ సంకేతాలు పాటించకుండా ఆయన కారువెంట వెళ్ళారు.

న్యూయార్కులోని కొద్దిమంది పాకిస్తానీయులు లియాకతాలీ పర్యటనను గురించి శ్రద్ధగా తెలుసుకొంటున్నారు.

రిజర్వు బ్యాంకు హెచ్చరిక

రెండు మూడేళ్లలో ధరలు తగ్గి ఆదాయం పడిపోయే ప్రమాదం

బొంబాయి, మే 11: భారతరిపబ్లిక్‌లోని సంస్థానసమాఖ్యలు, కేంద్రపాలిత ప్రాంతాలు మినహా, మిగిలిన 9 రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను సమీక్షచేస్తూ భారత రిజర్వ్‌బ్యాంకు ఒక బులెటిన్‌ను ప్రకటించినది. ఈ రాష్ట్రాలు తమ ఖర్చులో—ముఖ్యంగా నిర్మాణ వ్యయంలో—పొదుపుచేయవలసిన అవసరం ప్రస్తుతంకన్నా ఇకముందు ఎక్కువగా ఉన్నదని ఆ బులెటిన్ హెచ్చరించినది.

వచ్చే రెండు మూడేళ్ళలో ధరలు, ఆదాయాలు తగ్గిపోతే ప్రభుత్వాదాయం తగ్గిపోక తప్పదు. అయితే ఖర్చు మాత్రం ఇంత సులభంగా తగ్గిపోదు కనుక పొదుపుగా ఉండటం అవసరమని బులెటిన్ నిరూపించినది. దీనికి ఉదాహరణనిస్తూ, నూతన రాజ్యాంగంలో విక్రయ సుంకాలను పరిమితి పరుస్తున్న అంశాలు 1951-52 నుంచీ అమల్లోకి రాగలవనీ, దానివల్ల ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు వస్తున్న ఆదాయం తగ్గిపోగలదని చెప్పబడినది. కొత్త పన్నులు వేసే అవకాశం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆటే లేదనీ స్థానిక సంస్థలకు ఎక్కువ వాటా చెల్లించాలని లోకల్ ఫైనాన్స్ విచారణ సంఘం సిఫార్సు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థికస్థితి మరింత దెబ్బతినగలదనీ హెచ్చరించబడినది.

"బొంబాయి, మద్రాసు, బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, పంజాబ్, అస్సాం, ఒరిస్సాలన్నీ కలిపి 1950-51 సం॥ నికి మొత్తం 284 కోట్ల 29 లక్షల ఖర్చుకూ తమ బడ్జెట్లలో 282 కోట్ల 56 లక్షల రూపాయల ఆదాయాన్ని చూపించినవి. కొరత 273 లక్షలు ఉన్నది. ఈ ఖర్చు అంచనాలు కిందటి సం॥ అంచనాలకన్నా 9 కోట్లు తక్కువే అయినప్పటికీ 1948-49 ఖర్చులకన్నా 34 కోట్లు ఎక్కువగా ఉన్నవి. ప్రజలదగ్గర అప్పులు తీసుకొనటానికీ, కేంద్రప్రభుత్వందగ్గర అప్పులు తీసుకొనటానికీ అవకాశాలు ఆటే కనిపించటంలేదు కనుక, యుద్ధానంతర పునర్నిర్మాణ పథకాలు మొదలైన నిర్మాణ వ్యయాలను రాష్ట్రప్రభుత్వాలు తగ్గించుకోవలసిన అవసరం ఏర్పడినది.

1950-51 లో కేంద్రప్రభుత్వందగ్గర 60 కోట్ల 80 లక్షల రూపాయలను అప్పుగా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టగా, కేంద్ర బడ్జెట్ 35 కోట్లను మాత్రమే ఆమోదించినది. ఈ లేదాలను భర్తీచేసే ధనాన్ని ప్రజలదగ్గర ఋణాలుగా సంపాదించే అవకాశము రాష్ట్రాలకు లేదు. లోటును భర్తీచేసేటంతగా ఆదాయాలు పెరిగే అవకాశమూ లేదు.

ఒకవేళ కేంద్రం 63 కోట్లను ఇస్తుందనుకున్నప్పటికీ, రాష్ట్రాలు తమ నిర్మాణ పథకాలను అమలు జరపాలంటే, నిలవలనుండి వాడుకోవలసినది, అదేకాక స్థానికసంస్థలకూ, వ్యవసాయదారులకూ, సహకార బ్యాంకులకూ ఇవ్వవలసిన ఋణాలను కూడా రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కకట్టుకోవలసి ఉంటుంది.

1949-50 సం॥లో రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కలిపి దాదాపు 45 కోట్ల రూపాయలను నిలవలనుండి తీసుకున్నవి. 1949 లో ఆ మొత్తం 35 కోట్లు మాత్రమే. ఖర్చులను తగ్గించుకొనకపోతే నిలవలనుండి ఎక్కువగా వాడవలసివస్తుంది.

ఈ సం॥ ప్రతిరాష్ట్రమూ ఎక్కువ పన్నుల వసూలుకుగల అవకాశాలను పరిశీలించాలని కోరబడినది. రాష్ట్రాలకు కేంద్రసహాయం ఎంత ఉండవలసినదీ నిర్ణయించవలసిన ఫైనాన్స్ కమిషన్ ఆ విషయాన్ని నిర్ణయించేటప్పుడు, పన్నుల అవకాశాలన్నిటినీ రాష్ట్రాలు ఉపయోగించుకున్నదీ లేనిదీ, ఖర్చులో పొదుపు మాపిస్తున్నదీ లేనిదీ కూడా ఆలోచించవలసి ఉంటుంది" అని రిజర్వ్ బ్యాంక్ బులెటిన్ నిరూపించినది.

మోటారు పనివారి సభ

మదరాసు సిటీ మోటారు పనివారిసభ 13 తే 2-30 కు నెం 11 నరశింగపురం వీధిలో (మవుంటురోడు) జరుగును. జి. రాజమన్నారు, సి. సత్యనారాయణగార్లు పన్యసించెదరు.

ఆగ్నేయ ఆసియా రాజ్యాల ఉమ్మడి సమస్యలు

ఫిలిప్పీన్ సమావేశంలో చర్చింపబడును

న్యూఢిల్లీ, మే 10: ఆగ్నేయ ఆసియా రాజ్యాల సమస్యలను చర్చించుటకై ఫిలిప్పీన్ అధ్యక్షుడు క్విరినో మే 26 వ తేదీన బాగ్యూలో సమావేశం యేర్పాటు చేశాడు. ఈ సమావేశంలో, కేవలం ఆగ్నేయ ఆసియా రాజ్యాల ఉమ్మడి సమస్యలు మాత్రమే చర్చించబడునని అధికార పూర్వకంగా తెలుస్తున్నది.

సైనిక, రాజకీయ సమస్యలు చర్చకు రావని తెలుస్తున్నది.

సర్ ఎ. రామస్వామి మొదలియార్, భారత ప్రతినిధివర్గ నాయకుడుగా, యీ సమావేశానికి వెడుతున్నారు. విదేశాంగశాఖ సహాయ కార్యదర్శి హాక్సార్ మొదలియార్‌కు సలహాదారుగా ఉంటాడు.

ఆగ్నేయ ఆసియాలో కమ్యూనిజం వ్యాపిని ఆరికట్టే విషయం ఆలోచించేందుకు ఫిలిప్పీన్ అధ్యక్షుడు క్విరినో ఆగ్నేయ ఆసియా రాజ్యాల సమావేశాన్ని యేర్పాటు చేయాలని సంకల్పించాడు. కాని యిప్పుడా సంకల్పాన్ని విరమించుకొన్నట్లు తెలుస్తున్నది. మే 26 న జరిగే సమావేశం కేవలం, ఆర్థిక సాంస్కృతిక విషయాలపై ఆగ్నేయ ఆసియా రాజ్యాలు పరస్పరం తమ అభిప్రాయాలను తెలుపుకొనుటకే యేర్పాటు చేయబడింది. ఈ సమావేశానికి చైనా, కొరియా, ఇండోచైనాలు ఆహ్వానింపబడలేదు

రోమ్యులోకు ఫిలిప్పీన్ విదేశాంగ మంత్రిపదవి

మనిలా, మే 10: ఐక్యరాజ్యసమితి జనరల్ ఎసెంబ్లీ అధ్యక్షుడు జనరల్ కార్లోస్ రోమ్యులో నేడు ఫిలిప్పయిన్సు విదేశకార్యశాఖ మంత్రిగా నియమించబడెను. ఇండోనీషియా ప్రధాని డా॥ మహమ్మద్ హట్టా ఆహ్వానమును పురస్కరించుకొని ఆయన రాబోవు వారాంతమున జాకర్తా వెళ్లును. ఈమాసాంతమున ఆయన ఫిలిప్పయినులయందలి బాగువోలో జరుగు ఆగ్నేయ ఆసియా దేశముల సభకు అధ్యక్షతవహించును. కమ్యూనిస్టులను ప్రతిఘటించుటకై ఒడంబడిక చేసికొను విషయమును ఈసభ విచారించును.

"మలయా ఆగ్నేయాసియాల్లో పరిస్థితి విషమించింది"

మాల్కంమాగ్గొనాల్డ్ ప్రకటన

డార్విన్, మే 11: మలయాలోనూ, ఆగ్నేయ ఆసియాలోను పరిస్థితి విషమంగా తయారైందని, బ్రిటిషు హైకమీషనర్ జనరల్ మాల్కం మాక్డొనాల్డు ప్రకటించాడు.

దక్షిణ ఆగ్నేయ ఆసియా రాజ్యాలకు కామన్వెల్తు ఆర్థికసహాయం విషయం చర్చించడానికి సిడ్నీలో సోమవారం సమావేశం జరుగుతున్నది. ఈసమావేశానికి హాజరయ్యేందుకు వెడుతూ మాక్డొనాల్డు యిలా విలేకరులకి వచ్చాడు.

ఆస్ట్రేలియా ఈ విషమపరిస్థితి తొలగించుటకు యే విధంగా సహాయపడగలదు. మలయాకు ఆస్ట్రేలియా సైన్యాలను పంపవలెనని మీ రనుకొంటున్నారా? ఈ విషయాలను పూర్తిగా ఆస్ట్రేలియా ప్రధాని మెంజీస్‌తో చర్చించందే యేమీ చెప్పలేనన్నాడు.

1951 మేలో ఎన్నికలు

కమిషనర్ ప్రకటన

కలకత్తా, మే 0: 1951 ఏప్రిల్‌లోగాని మేలోగాని జనరల్ ఎన్నికలు జరుగవచ్చునని ఎన్నికల చీఫ్ కమీషనరు సుకుమార్ సేన్ ఈ వేళ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ చెప్పాడు.

ఎన్నికలు ఇంకా ముందుగానే జరపడానికి వీలౌతుందనుకున్నాము. కాని దీనికి రెండు అభ్యంతరాలు వచ్చినవి. ఫిబ్రవరి మార్చి నెలల్లో జనాభా లెక్కల పని ఉంది. దీనికి ఎన్నికలు అడ్డురాకూడదు. పోతే, వోటర్ల క్వాలిఫికేషన్ తేదీని 1949 జనవరి 1 నుంచి 1950 మార్చి 1 కి మార్చటంవల్ల కొంత వ్యవధి అవసరం అయింది.

సప్లిమెంటరీ జాబితాలు తయారు అవుతున్నవి. సెప్టెంబర్‌లోగా తొలి జాబితాలు ప్రకటింపబడతవి. అంతిమజాబితాలు డిసెంబరులోగా పూర్తి అవుతవి. కొన్ని రాష్ట్రాలు 1951 ఏప్రిల్‌కన్న ముందుగానే ఎన్నికలు జరపటానికి సిద్ధంగా ఉన్నవి. కాని ఎన్నికలు ఒకచోట ఒకసారి ఇంకోచోట ఇంకోసారిగాక దేశమంతటా ఒకే మాటు జరిపితే బాగుంటుందన్న ఉద్దేశంతో అన్ని రాష్ట్రాలకు వీలుగా పైతేదీని నిర్ణయించటం అయింది." అని ఆయన చెప్పాడు.

"స్వతంత్ర భారతదేశంలో రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వరాదు"

హరికృష్ణ మెహతాబ్ అభిప్రాయాలు

కటకము, మే 10: "ప్రజాహిత జీవితమునందలి కార్యకలాపములన్నిటికి సమర సభావముండునట్లు చేయవలెను. స్వతంత్ర భారతములో రాజకీయముల స్థానము అప్రధానమైనదిగా నుండవలెను. సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానిక పునర్నిర్మాణమునకు ఎక్కువ ప్రాముఖ్యమొసంగవలెను" అని కేంద్ర ప్రభుత్వములో మంత్రిగా శుక్రవారము నాడు ప్రమాణము గైకొనుటకు ఢిల్లీ వెళ్లుచున్న శ్రీహరికృష్ణ మెహతాబ్ గారు అనేక పదస్థులు యూనియను క్లబ్బులు సమష్టిగా ఏర్పాటుచేసిన విడ్కోలు సభలో నుపన్యసించుచు చెప్పిరి.

రష్యాలో రాజకీయములకు ప్రాధాన్యము తక్కువగా నున్నదని, ఆర్థిక, రాజకీయ, వైజ్ఞానిక పునర్నిర్మాణమునకు విశేష ప్రాధాన్య మొసంగబడుచున్నదని మెహతాబ్ గారనిరి. గాంధి మహాత్ముని 14 అంశముల పునర్నిర్మాణ కార్యక్రమము ఉత్సాహకరమైనది కాదని తాను విశ్వసించుట లేదని త్యాగనిరతితో దానిని అమలు చేయువర్గము కావలసియున్నారని, ఇట్టివర్గము మార్గము చూపేయెడల దానిని ఉత్సాహముతో కొనసాగించువారు దేశములో బహుళ సంఖ్యాకులుగా నున్నారని మెహతాబ్ గారనిరి.

నర్సరావుపేటలో మలబార్ పోలీసుల చర్యలు

పురపాలక సంఘంవారి నిరసన తీర్మానం

నర్సారావుపేట, మే 11: ఈ పట్టణ మున్సిపల్ కౌన్సిలువారు నిన్న అత్యవసర సమావేశం జరిపి, యిక్కడకు వచ్చి ఉన్న మలబార్ స్పెషల్ పోలీసులు 7, 8 తేదీలలో రాత్రి వేళలందు స్థానిక వర్తకులలో భీభత్సం కలుగజెయ్యటమేకాకుండా, 9 వ తేదీ రాత్రి వడ్లపూడెంలో స్త్రీ పురుష వివక్షతలేకుండా అందరినీ కొట్టినారనీ, యీ చర్యను తీవ్రంగా ఖండిస్తూను తీర్మానం చేశారు. పోలీసుల యిటువంటి దారుణ చర్యలవల్ల కాంగ్రెసుయొక్క ప్రతిష్ఠ సన్నగిలిపోతున్నది. ఇంతేగాక ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి బయలుదేరుతున్నది. ప్రజలకు పోలీసులకు ఉండవలసిన సన్నిహిత సంబంధం తెగిపోతున్నది. కాబట్టి ప్రభుత్వంయీ దారుణచర్యలకు బాధ్యులైన ఎం. ఎస్. పి. అధికారులపై తగు చర్య తీసుకోవలసిందనీ, తిరిగి యిటువంటివి జరుగకుండా చూడవలసిందనీ పురపాలక సంఘంవారు కోరారు. (స్వ. వి.)

సభలుసమావేశములు

ఆంధ్రరాష్ట్ర ప్రథమ నాయీబ్రాహ్మణ మహాసభ మే 21, 22 తేదీలలో తెనాలిలో జరుగును. టంగుటూరి ప్రకాశంగారు అధ్యక్షత వహిస్తారు. ఎన్. జి. రంగాగారు ప్రారంభిస్తారు.

గుంటూరుజిల్లాలో నున్న కవిరాజ వైద్యుల సమావేశము తెనాలిలో మారీసుపేట పోస్టాఫీసు ప్రక్కనున్న కవిరాజ్ రెడ్డి కోటయ్య నాయుడుగారి యింట్లో ఈ నెల 14 వతేదీన 4 గంటలకు జరుగును.

పుస్తకములు

గ్రామకరణము, మునసబు అండ్ సర్వేపరీక్ష పుస్తకములు కావలసినవారు ఈచిగువ చిరునామాకే వ్రాయవలెను. నా పేరిట గుంటూరుకు వ్రాయకూడదు: ఇట్లు, బాలేమర్తి నాగభూషణరావు (S/o Late Lakshminarasimham) బాలేమర్రుపోస్టు, గుంటూరుజిల్లా.

నోటీసు

తెనాలి డిస్ట్రిక్టు మునసబుకోర్టులో
O S 73/50 I. A. 390/50

వాది, పిటీషనరు: బ్రహ్మాండం నరశింహ్యం.

ప్రతివాదులు, రెస్పాండెంట్లు: (1) నేతి గోపాలకృష్ణగోఖలే (2) విష్ణుభొట్ల సుబ్రహ్మణ్యం (3) మున్సిపల్ కౌన్సిల్, రిప్రజెంటెడ్ బై యిట్సు చైర్మన్, తెనాలి (4) మద్రాసుస్టేట్, రిప్రజెంటెడ్ బై. డి. కలెక్టరు, గుంటూరు.

యీనెలబరు దావాలోని తెనాలిలోని దేవిభక్త బృందము తరపున యీ నెంబరు 1-2 ప్రతివాదులను పార్టీలుగా నియమించి వ్యాజ్యప్రకటన జరిగించుటకు పర్మిషన్ నిమిత్తం వాది (పిటిషనరు) పిటిషన్ దాఖలు చేయగా యెదిరికైనను ఆక్షేపణ లున్నయెడల 21-6-50 తేది వుదయం పది గంటలకు కోర్టువారికి మనవి చేసుకోవలెనని కోర్టువారు వుత్తర్వు చేసియున్నారు.

మేళ్లచెర్వు చంద్రశేఖరాచారి పంతులు,
బి. ఏ. బి. ఎల్.
వాది (పిటీషనరు) తరఫు అడ్వకేటు.

మందుల వ్యాపారంలో జరుగుతున్న అక్రమాలు

దిగుమతి, పంపిణీలు తామే జరపాలని బొంబాయి ప్రభుత్వంవారి ఆలోచన

బొంబాయి, మే 10: ముఖ్యమైన మందుల వ్యాపారంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టే నిమిత్తం బొంబాయి ప్రభుత్వం పెన్సిలిన్ మొదలైన ముఖ్యమైన మందులను అమెరికా, బ్రిటిషులనుండి తామే సరాసరి దిగుమతి చేయాలని బొంబాయి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

బొంబై సివిల్ సప్లయిలమంత్రి దినకరరావ్ దేశాయ్ నేడీ అంశాన్ని వెల్లడిస్తూ, మార్కెటులో పెన్సిలిన్ పుష్కలంగా దొరికేవరకూ అందులో స్వేచ్ఛా వ్యాపారం అనుమతించబడదని స్పష్టపరిచాడు.

పెన్సిలిన్ నిలవలను వ్యాపారస్తులు వెంటనే ప్రభుత్వానికి తెలియజేయాలని నిర్దేశిస్తూ, బొంబై ప్రభుత్వం ఇటీవలనే వాటిని స్తంభింపజేసినది. ఆ మందు పంపిణీని ప్రభుత్వసంస్థలద్వారానే జరిపించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. స్తంభింపచేసిన సరుకులో పదవ వంతును ఇప్పుడు పంపిణీ నిమిత్తం ప్రభుత్వం స్వాధీనపరచుకున్నది. డాక్టర్ సర్టిఫికెట్లు చూపిన మీదట నేడు నగరంలోని వాగ్దు రేమనింగు ఆఫీసులు పెన్సిలిన్‌ను అమ్మినవి.

ఇంకా దాదాపు పన్నెండు ముఖ్యమైన ధాలను కూడా కంట్రోలు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు దేశాయ్ వెల్లడించాడు. మార్కెట్లో పెన్సిలిన్ అంతా 'మాయం' అయినందువల్లనే ప్రభుత్వం దానిని కంట్రోలు చేయవలసి వచ్చింది.

బొంబై స్టాక్‌మార్కెట్

బొంబాయి, మే 10: నేడు బొంబై స్టాక్‌మార్కెట్‌లో ధరలు ఈ కింది విధంగా ఉన్నవి.

స్టీల్స్: తాతా (డిఫర్డ్) 1701-4-0; తాతా (ఆర్డినరీ) 327-12-0; ఇండియన్ ఐరన్ 31-4-0; బెంగాల్ స్టీల్ 22.

టెక్‌టైల్స్: బాంబే డైయింగ్స్ 986-4-0; లోహినూర్ 318-8-0; స్వదేశీ 253-8-0; సింప్లెక్స్ 207-8-0; సెంట్రల్ 230.

బ్యాంకులు: ఇండియల్ (పుల్లీపేడ్) 1810; ఇండియా 176-8-0; సెంట్రల్ 83.

ఇతరాలు: అల్కాక్ 327-8-0; బేలాపూర్ షుగర్ 230; బాంబే బర్మా 485; బాంబే బర్మా (న్యూ) 162-8-0; సింధియా 12-2-0; ప్రెమీర్ కన్‌స్ట్రక్షన్ 87; ఎసోసియేటెడ్ సిమెంటు 156.

వెండి, బంగారు

వాయిదా వెండి 186-10-0; రెడీ వెండి 188-10-0; వాయిదా బంగారం 117-12-0; రెడీ బంగారం 118-10-0

నూనెగింజలు

వేరుశనగ 178-2-0; అవిసె 37-2-0; ఆముదాలు 27.

కలకత్తా షేర్ మార్కెట్

కలకత్తా, మే 10: నేడు కలకత్తా షేర్ మార్కెట్‌లో ధరలు ఈ కింది విధంగా ఉన్నవి.

కోల్:-బరాకార్ 14-7-0; ఈస్టిండియన్ 36-12-0; ఈస్టిబులు 47-2-0

జూట్:-ఎలయన్స్ 176-8-0; ఆంగ్లో ఇండియా 222; అక్లెండ్ 138; బార్‌నగర్ 241; బెల్వెడీర్ 266; చాంప్‌దానీ 193; హౌరా 20-9-0; ఇండియా 170; నడియా 72-8-0; కినిసన్ 220.

టీ:-బాగ్‌మారీ 21-4-0; బనార్‌హాట్ 328; బలేలి 15-8-0; హాసిం ఆరా 44; టిస్టావాలీ 26.

వరల్డార్ డైబ్యాటరీ
రేడియోలు
వేలకొలది ప్రపంచమంతటా గ్యారంటీగా పని చేయు చున్నవి. శీఘ్రగ్రాహ్యమునకు, మన్నికకు ప్రసిద్ధి చెందినవి.
రేడియో వ్యాపారు లందరివద్ద దొరకును.
డిస్ట్రిబ్యూటర్లు:
విజయ అండ్ కో.
గుంటూరు.

గనాక్వర్
అన్నిసెగలకు గంధంలోగుణము
ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి

క్రైస్తవ మతస్థుల చర్చి ప్రవేశ హక్కులు

బిషప్ అధికారానికి లోబడి ఉండునని కోర్టువారి తీర్పు

విజయవాడ, మే 9: క్రైస్తవుల మత హక్కులకు చెందిన ఒక అపీలు యోగముగా, ఈ నెల 5 వ తేదీనాడు జిల్లా మున్సిఫ్ సి. స్వామినాథరెడ్డిగారు ముఖ్యమైన తీర్పు ఉత్తరువులు చేసిరి.

గన్నవరం తాలూకా మానికొండకు చెందిన కొందరు "మాదిగ క్రైస్తవులు", తమకు రాత్రిపగలు అను విచక్షణ లేకుండగా ఎల్లవేళలయందు చర్చి భవనములోనికి పోవు హక్కు కలదని కృష్ణా, పశ్చిమ గోదావరి బిషప్ నకు గాని, గ్రామపు డీసరి వైర్ మీకుగాని, ఎవ్వరిని చర్చి భవనములోనికి వెళ్ళకుండగా అపు అధికారము లేదని, నిర్ణయించుమా తమను గుణముగా శాశ్వతి (ఇంజక్షన్) ఉత్తరువులను చేయవలసినదని, జిల్లా మున్సిఫుకు విన్నవించుకొనిరి. వాదులు తమ విన్నపములో ఇంకనూ ఇట్లు తెలుపుకొనిరి. మేము కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలోని, సి. యం. యస్. చర్చికి చెందిన వారము. మా నిరాశ్రయుల ద్వారా, ఊరిలో చర్చి భవనము నిర్మింపబడినది. రాత్రిగాని పగలుగాని ఎప్పుడైనను సరే- చర్చిలోనికిపోయి ప్రార్థనలు చేయుట కలవాటుపడినాము, మమ్ము అడ్డగించు హక్కు ఎవ్వరికినీ లేదు. కాని బిషప్ గారు, మూల మాదిగ అను విభేదములను చూపుచూ, డీసరీ వైర్ మన్‌కు గూడా అట్టి హక్కులను జూపవలసినదిగా ఉత్తరువులు చేసినారు. మేము మా తోటి మాదిగలను ధాలప్రకారంతమైన ప్రజలమైనప్పటికిని, అన్యాయముగా మాలో కొందరు చర్చిలోనికి రాకుండునట్లు, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 144 సెక్షన్ కింద బిషప్ గారు మాపై ఉత్తరువులు తెప్పించుకొనెను".

వాదులు జడ్జి పైకోర్టువారు, తాత్కాలిక ఇంజక్షనిమంజూరుగా నే ఇచ్చిరి.

అంత బిషప్ కోర్టులో హాజరై, ఈ తాత్కాలిక ఇంజక్షన్‌ను రద్దుచేయవలెనని విన్నవించుకొనెను. బిషప్ పక్షమున ఇట్లు వాదింపబడెను. ఇట్టి విషయములపైని నిర్ణయములను చేయుటకు సివిల్ కోర్టులకు హక్కు లేదు. కృష్ణా పశ్చిమ గోదావరి సి. యం. యస్ చర్చి బిషప్‌కు మాత్రమే హక్కుగలదు. చర్చిలోనికి రాత్రి-పగలు, ఎప్పుడు కోరిన అప్పుడు వచ్చు హక్కు కావలెనని వారలు కోరుటచాలా పెద్దకోరిక, సహేతుకమైనది కాదు. ఈ చర్చిని సి. యం. యస్. వారి ధనముతోను, వారి శ్రమలతోను కట్టిరి. ఇది సి. యం. యస్. చర్చివారి ఆధీనము చేయబడినది. అప్పుడు సి. యం. యస్. చర్చి తరపున శ్రీ॥ శ్రీ॥ రెవరెండ్ ఆజారియా గారు దీనిని స్వాధీనము చేసికొనిరి. చర్చిలోనికి వచ్చుటకు భక్తులకు హక్కు ఉన్నప్పటికిని, అది కొన్ని నిబంధనలకు లోబడి యుండవలసినది. నీతి, వసతి, క్రమత్వము, బిషప్ లేక డీసరి వైర్ మన్ యొక్క ఉత్తరవుకు, లోబడియుండవలయును. అదిగాక, వాదులు 1949 ఆగస్టులో, పశ్చిమ కృష్ణా, పశ్చిమగోదావరి యూనియన్ డిక్లరేషన్ అను సంఘమును రిజిస్టర్ చేసిరి. ఈ సంఘము దక్షిణ భారత చర్చిలోని ఉండరాదని బిషప్ వుత్తరువు చేసెను. కాని వాదులు దక్షిణ భారత చర్చికి సంబంధించినవారుకారు. ఈ సంఘము వారు చేయించు పెండ్లిళ్లు క్రమమైనవి కావలనని ముద్రాసు ప్రభుత్వము తీర్మానించెను. అదిగాక, వాదులు వారి పక్షము వారు బిషప్ అధికారమును కించ బరుచవలెనని ప్రయత్నములు చేయుచున్నారు. బిషప్ ఉత్తరువును వారులు పాటించుటలేదు. అనధికారస్థులు ప్రార్థనలు చేయించుట, పాటగా ప్రార్థనలను జరపుట, కానుకలను చదువు ప్రవేశము తీసికొని పారిపోవుట వగైరా త్రొక్కరాని ప్రదేశములను (చర్చిలో) త్రొక్కుట, మొదలగు అపవిత్ర చర్యలను వారులు చేయుచున్నారు. చర్చి, కొన్ని నియమిత కాలములలో తెరచియుండును. ఇకకాని వేళలలో చర్చి భవనములోనికి ఎవ్వరునూ ప్రవేశించరాదు."

ప్రతివాదుల వాదులను విచారించి, మున్సిఫ్ గారు గత 15 నెలలుగా తీర్పు నిచ్చుచూ, చర్చి [illegible] మొదలగు విషయములలో నిర్ణయములు చేయుగలిగినది బిషప్ మాత్రమేనని. వాదులు విడిపోయి, వేరు సంఘము స్థాపించుకొని, చర్చిలో క్రైస్తవుల వ్యతిరేకత జరగకుండునటు [illegible] పణ చేయుచుకొని తమ్మిరి. వారిలో ఉన్నతి క్రైస్తవ మతాధికారులకు ఈ ఉద్యమము తెలియనట్టున్నది. కాని చర్చి నిబంధనలు స్థిరపరచుటకు వారు ప్రయత్నించిరి కాని వారిని తాత్కాలిక ఆర్డర్ రద్దుచేయుచూ, ఉత్తరవులు చేయుచున్నది.

మద్దాలి నరసింహారావు, నూతి నారాయణగార్లు వాదులు తరపున, కపిల చిన వెంకటరావు, శిష్ట వరప్రసాదరావు గారు ప్రతివాదుల తరపున వాదించిరి. (స్వ. వి.)

వరంగల్ మాజీ సుబేదారు హబీబ్ మహమ్మద్‌కు మరణదండన

లాయకాలీ ప్రభుత్వ కాలంలో అనేక హత్యలు జరిపాడనే కేసులో తీర్పు

వరంగల్, మే 11: లాయకాలీ ప్రభుత్వ కాలంలో వరంగల్ సుబేదారుగా నున్న హబీబ్ మహమ్మద్‌కి నిన్న స్పెషల్ కోర్టు జడ్జి లక్ష్మణరావుగారు మరణదండన విధించారు. ఇతడు మానుకోట తాలూకాలోని గుగుతూరు గ్రామాన్ని పూర్తిగా తగలబెట్టి అనేకమంది గ్రామస్థులను కాల్చి చంపినాడని యితనిపై నేరారోపణ చెయ్యబడింది.

అప్పుడు తాలూక్దారుగానున్న బకార్ హుసేన్‌కు కేసు వాయిదా వెయ్యబడింది.

వరంగల్ నగరంలో దేబుదొంగతనాలు చేస్తున్నారని చెప్పి యూసూఫ్ అజ్జన్ అనువానిని మరి 28 మందిని పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు చంద్రమౌళీశ్వరరావుగారు కస్టడీలో ఉంచారు. (స్వ. వి.)

హైద్రాబాద్ ఆంధ్ర సారస్వత పరిషత్తు

హైద్రాబాద్, మే 8: ముద్రాసు మాజీ ప్రధాని టంగుటూరు ప్రకాశం పంతులుగారు మొన్న ఉదయము 11 గంటలకు ఆంధ్ర సారస్వత పరిషత్తు కేంద్ర కార్యాలయమును దర్శించిరి. పరిషత్తు ప్రధాన కార్యదర్శిగారు ఆంధ్రసారస్వతపరిషత్తుకార్యకలాపములనుగురించియతనికి వారాజరుపబడుచున్న పరీక్షలగురించి యువివరముగ తెలియజేసిరి. అనంతరము పరిషత్తు ప్రముఖులను కార్యకర్తలను పంతులుగారికి పరిచయము చేసిరి. పరిషత్తు పట్ల తమ చదివిప్రాయమును వెలిబుచ్చుతూ కొనసాగించిన కార్యక్రమములకు ప్రకాశం పంతులుగారు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

హైద్రాబాద్ సోషలిస్టు పార్టీ

వార్షిక సభ

హైద్రాబాద్, మే 10: ఈ నెల 29 నుండి 31 వరకు కరీంనగర్ జిల్లా పెద్దపల్లి గ్రామంలో జరగు హైద్రాబాద్ సోషలిస్టుపార్టీ వార్షిక సభకు బీహారు సోషలిస్టు నాయకుడు ముస్లీ అహమ్మద్ దిన్ అధ్యక్షత వహిస్తారు.

నవాబ్ వాలిండ్ దౌలా వారసత్వ తగాదా నిర్ణయచట్టం

చెల్లదని దావా

హైద్రాబాద్, మే 9: గతవారము నిజాం అములు జరిపిన నవాబు వాలిండ్ దౌలా వారసత్వ (తగాదానిర్ణయ) చట్టం చెల్లనేరదంటూ హైద్రాబాద్ హైకోర్టు న్యాయమూర్తులయిన మనోహర ప్రసాద్, సయ్యదాలీఖాన్‌గార్లతో కూడిన న్యాయస్థానం సమక్షంలో నేడు దావా దాఖలు చయ్యబడింది.

పిటిషనర్లు అయిన క్వాద్రన్ బేగం, మహబూబ్ బేగంవారి పిల్లలు, చట్టం భారత రాజ్యాంగంలోని అనేక సెక్షన్లకు విరుద్ధంగా నున్నదని తెలియజేశారు. పై ఇద్దరు బేగంలు శ్రీ॥ శ్రీ॥ నవాబ్ వాలిండ్ దౌలా భార్యలు. న్యాయమూర్తులు పిటీషనును ఫైలుచేసి, ఇందులో సంబంధమున్న పార్టీలకు నోటీసులు జారీచేయుటకు ఉత్తరువొసగి, పిటీషను విచారణను ఈ నెల 18 వ తేదీకు జరుపుటకు నిర్ణయించారు. పిటిషనర్ల తరపున బి. రామకృష్ణరావు, మీర్ అర్షద్ అలీఖాన్, పి. సుబ్బరాయుడు (అడ్వకేట్లు) వాదించారు.

నిజాం అములు జరిపిన పైచట్టం-పిటీషనర్లకు శ్రీ॥ శ్రీ॥ నవాబ్ వాలిండ్ దౌలా ఆస్తిలో భాగమేమీ లేదని నిర్ణయించింది. ఘతీమా ఉన్నీసా బేగంకు ఒక లక్షరూపాయిలు యివ్వవలెనని నిర్ణయించింది. ఈ నిర్ణయానికు యిందులో సంబంధమున్న అన్ని పార్టీలవారు బద్ధులై ఉండాలని, పిటిషనర్ల అప్లికేషనీపాడ పైచట్టంలో నిరాకరించబడింది.

డెప్యూటీ కలెక్టరుపై దౌర్జన్యం కేసు

ముగ్గురి అరెస్టు:

జామీనుమీద విడుదల

హైద్రాబాద్, మే 10: డెప్యూటీ కలెక్టరుపై దౌర్జన్యం కేసులో పోలీసులు మోరకలసియున్న రాయచూరు జిల్లా కాంగ్రెస్ సమితి అధ్యక్షుడు శివమూర్తిస్వామి, అతని సోదరుడు సిద్దారెడ్డి, శకేర్ గౌడ్ అనువారిని రాయచూరు డెప్యూటీ పోలీసు సూపరింటెండెంటు యీ నల 4 న అరెస్టుచేశారని యిక్కడకు వార్తరాగా తెలిసింది. పై ముగ్గురిని స్థానిక మాజిస్ట్రేటు ఎదుట హాజరుపరచగా ఆయన వారిని జామీనుమీద విడుదల చేశారు.

బి. జి. కేస్కారుపై కేసు

ప్రాసిక్యూషన్ సాక్ష్యం అబద్ధం అని ముద్దాయి ఆరోపణ

హైదరాబాద్, మే 9: చీఫ్ సిటీ మాజిస్ట్రేటు కోర్టులో విచారణలో నున్న రిపబ్లిక్ దిన చేతిబాంబు సంఘటన కేసులో ప్రాసిక్యూషన్‌వారు తనపై మోపిన నేరాలన్నిటినీ బి. జి. కేస్కారు నేడు నిరాకరించాడు. రిపబ్లిక్ దినం రోజున నిజాంపై కేస్కారు చేతిబాంబు విసిరినాడని నేరం ఆరోపించబడింది.

మాజిస్ట్రేటుగారు ప్రాసిక్యూషన్ వారి వాదాన్ని, డిఫెన్సువారి వాదాన్ని విన్న తర్వాత కేసును సెషన్సుకు కమిట్ చెయ్యవలెనా అక్కరలేదా అన్న విషయంపై మే 23 తే ఉత్తర్వులు జారీ చెయ్యటానికి నిర్ణయించారు.

తనపై ప్రాసిక్యూషన్ సాక్షులు అబద్ధపు సాక్ష్యమిచ్చారని ఆరోపిస్తూ, కేస్కారు యిట్లా అన్నాడు

"పై సంఘటన జరిగిన సమయంలో నేను యింటికి వెళ్లుచున్నాను. అప్పుడు కాన్‌స్టేబులు చేతిబాంబు నొకదానిని పరీక్షించుచుండటం చూసి, వారి దగ్గరకు వెళ్లి అది బాంబులాగ కనిపిస్తున్నదనీ, డ్రేలవచ్చునీ అన్నాను పోలీసులు అనుమానించి నన్ను స్టేషనుకు తీసుకొనివెళ్లి, నేను హిందూ మాజీ కార్యదర్శినని తెలుసుకొని నన్ను అరెస్టుచేశారు. ముద్దాయి తరపున బి. డి. వాఘ్ (బొంబాయి) గారును, ప్రాసిక్యూషన్ తరపున మహమ్మద్ మీర్జాగారున్ను వాదించారు.

కమ్యూనిస్టులతో పోలీసుల సంఘర్షణ

ఇద్దరు దుండగుల మరణం

హైద్రాబాద్, మే 9: వరంగల్ జిల్లా బ్రహ్మండవ అడవులలో పోలీసులకు, విధ్వంసక దళ వారికి యీ నెల 2 న సాయుధ సంఘర్షణ జరిగినప్పుడు వి. పెరమాళ్లుడు, జి. జోదయ్య అను ఇద్దరు దుండగులు చంపబడినారని వార్తరచ్చింది. దుండగులను పట్టుకొంటానికిగాను అక్కడికి వెళ్ళిన పోలీసులపై వారు కాల్పులు సాగించారట. తిరిగి పోలీసులు కాల్పులు జరుపగా, పై యిద్దరు మరణించారు.

ఆ మరునటి రోజున పోలీసులు, సరవరం గ్రామాన్ని గాలించి, విధ్వంసక సంబంధం కలిగియున్నాడని అనుమానింపబడిన కె. నరసింహులు అను వానిని అరెస్టుచేశారు. రెండు మెషిన్ తుపాకులు తుపాకీ మందు పోలీసులకు స్వాధీనమైంది. వరంగల్ తోళ్ళ కార్మికసంఘ అధ్యక్షుని, మరి 15 మందిని విధ్వంసక చర్యలతో సంబంధమున్నవారనే అనుమానంపై అరెస్టుచేశారు. ఆజంజాహి మిల్లుస చెందిన 7 గురు కార్మికులయగూడ పై కారణంమీదనే అరెస్టుచేశారు.

ప. బెంగాలులోని కాందిశీకులకు హైద్రాబాద్ సహాయం

నెహ్రూ అభినందన

హైద్రాబాద్, మే 9: పశ్చిమ బెంగాలులోని కాందిశీకుల సహాయార్థం హైద్రాబాద్ ప్రాంత బాధిత సహాయ సంఘం వారు పంపిన రు 22393-9-0 లను పండిట్ నెహ్రూ గారు పశ్చిమ బెంగాలు, అస్సాములకు పంచారు.

నెహ్రూగారు నిధి ధర్మకర్తలలో నొకరగు మిస్ పద్మజనాయుడు గారికొక జాబు వ్రాస్తూ, పై విరాళమునకు వారి నభినందించి మీరు పంపిన మొత్తమును పశ్చిమ బెంగాలులోని కాందిశీకులకు పంచవలెనని సూచించారు. తూర్పు బెంగాలు, నుండి వచ్చిన కాందిశీకులు ఒక్క పశ్చిమ బెంగాలుకు మాత్రమే రాలేదు. అస్సాముకు కూడ వచ్చారు. పశ్చిమ బెంగాలు, అస్సాములలోని కాందిశీకులందరు ఒకే రకమైన వారే. అందుచేత మీరు పంపిన మొత్తాన్ని రెండు సమభాగాలు చేసి ఒకటి పశ్చిమ బెంగాలు గవర్నరుకు, ఒకటి అస్సాము గవర్నరుకు పంపాను. హైద్రాబాద్ ప్రాంత బాధిత సహాయ సంఘం వారు దీనిని ఆమోదిస్తారని విశ్వసిస్తున్నాను." అని అన్నారు.

మద్య నిషేధం అమలుకు ఏర్పాట్లు

మదరాసు, మే 9: నేలు, కోయంబత్తూరు, ఉత్తర ఆర్కాటు చిత్తూరు జిల్లాలలో ఎక్సైసు సిబ్బందితో నిర్వహించుచున్న ప్రొహిబిషన్ స్టేషనులను పూర్తిగా రద్దుచేసి ఆ జిల్లాలలో మద్యనిషేధపుటమలు పనిని పోలీసుకు అప్పగించవలెనని నేడు సెక్రటేరియట్‌లో జరిగిన సమావేశములో నిశ్చయించిరి.

ఈ అదనపు కార్యనిర్వహణకు తగినంత ఈ నాలుగు జిల్లాలలో పోలీసు సిబ్బందిని హెచ్చించెదరు.

సమావేశమునకు ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామి రాజా, మద్యనిషేధ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డి రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ వి. యస్. కుప్పా వి. సి. యస్. పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు శ్రీ జి. దేవసహాయ్యగారు హాజరైరి.

వివిధ రాష్ట్రములలో మద్యనిషేధ పుటములు గురించి సమీక్షించి ఆంధ్రకాలు, క్రిందు పోలీసుకు అప్పగించిన సేలం, కోయంబత్తూరు, నార్త ఆర్కాటు చిత్తూరు తిరుచినాపల్లి, రామనాథపురం, మధుర, నెల్లూరు గుంటూరు నుండి పరిశీలించిరి. ఈ 9 జిల్లాలలో అములు కార్యక్రమము పోలీసుకు అప్పగించినా ప్రక్కన ఎక్సైజు సిబ్బందితో ప్రొహిబిషన్ స్టేషనులు కూడ వుంటూవచ్చును.

నేటి సమావేశములో సేలరి, కోయంబత్తూరు, నార్తర్కాటు, చిత్తూరులలోని ప్రొహిబిషన్ స్టేషనులను పూర్తిగరద్దు చేయవలెనని నిశ్చయించబడినది.

నెహ్రూ పటేల్ నాయకత్వం

బలపర్చవలెనని మంత్రి సంజీవరెడ్డిగారి ఉద్బోధ

కర్నూలు, మే 9 ఇండియా లో కాంగ్రెస్ ప్రభుత్వమే బోయే, భయంకరమైన కమ్యూనిస్టు ప్రభుత్వానికి ప్రజలు లోనుగావలసి వస్తుందని సుప్రీం మద్య నిషేధ శాఖామంత్రి నీలం సంజీవరెడ్డిగారు ఈ నెల 6 వ తేదీన ఒకబహిరంగ సభలో మాట్లాడుతూ హెచ్చరించారు.

రష్యన్ సిద్ధాంతాలమీద ఆధారపడిన కమ్యూనిస్టు ప్రభుత్వం మనదేశానికి ఏమాత్రము సరిపడదని రెడ్డిగారు చెప్పారు.

కనీసం వచ్చే పదిఏళ్ళవరకైనా నెహ్రూ పటేల్ నాయకత్వాన్ని ప్రజలు సమర్థిస్తే ఇండియా అదర్శదేశం కాగలదని ఆయనన్నారు. కాంగ్రెసు ప్రభుత్వంలోకి రాకముందు మద్రాసులో విద్యాశాఖకు కూడుబోట్లు మాత్రమే ఖర్చుపుతూ ఉండేదని, ఇప్పుడు డబ్బుకు ఇబ్బందిగా ఉన్నా ప్రస్తుత ప్రభుత్వం పదకోట్లు ఖర్చుపెడుతున్నదనీ, త్వరలో ప్రతిగ్రామానికి ఒక ఎలిమెంటరీ పాఠశాల, ప్రతి తాలూకాకు ఒక హైస్కూలు, ప్రతిజిల్లాకు ఒక కాలేజి స్థాపించాలని ప్రభుత్వ సంకల్పమనీ మంత్రిగారు చెప్పారు. రాష్ట్రమంతటా మద్యనిషేధ ప్రచారపెట్టబడటంవలన ప్రభుత్వానికి 16 కోట్లరూ. ల ఆదాయం పోయిందని, కోటిరూ. లు మద్యనిషేధ ఉద్యోగులక్రింద ఖర్చుపుతున్నదని, అయినప్పటికి ఎలాగో తంటాలుపడి ధనంకూర్చి చిన్నచిన్న నీటి ప్రాజెక్టులకు 5 కోట్ల రూ. లు ఖర్చుపెడుతున్నామనీ మంత్రిగారన్నారు.

ఉపన్యాసం ముగిస్తూ కమ్యూనిజం సిద్ధాంతాలతో తమకేమీ తగాదాలేదని, అయితే మన కమ్యూనిస్టులు తమ ఆయుధాలకోసం రక్తపాతములు ప్రవేశింపజేయ్యటం తాము సహించలేమని సంజీవరెడ్డిగారన్నారు.

మంత్రి సంజీవరెడ్డి గారి క్కడపకు ఈ నెల 6 తే మధ్యాహ్నం వచ్చారు. వారికి పట్టణ కాంగ్రెసు పెద్దలు, నివర్తి పంగట సుబ్బయ్య, ఎన్. శంకరరెడ్డిగార్లు, స్థానిక ప్రభుత్వోద్యోగులు స్వాగతమిచ్చారు.

జిల్లా బోర్డువారు మంత్రిగారికి స్వాగతపత్రమిచ్చిన్నూ, రాయలసీమపై ప్రభుత్వం ఇతోధిక శ్రద్ధవహించాలనీ, స్థానికసంస్థల అధికారాలను ప్రభుత్వం తగ్గిస్తూ ఉండటం శోచనీయమనీ, అందుచ్చల్ల ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులకు స్థానిక పరిపాలనలో పనుకుబడి తగ్గిపోతున్నదని విన్నవించుకొన్నారు.

మంత్రిగారు సమాధానం చెబుతూ, రాయలసీమ అభివృద్ధికై నంద్యాల, తాడిపత్రి, కర్నూలు ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి ధర్మల్ స్టేషన్లను స్థాపించాలని ప్రభుత్వం లోగడ అనుకున్నదనీ, కాని అంతర్జాతీయ పరిస్థితి చూలంగా మనకు విదేశాలనుండి యంత్రసామగ్రి రాలేదనీ, త్వరలో ప్రారంభంకానున్న తుంగభద్రా ప్రాజెక్టువల్ల అన్ని కోర్కెలు యీ జేరగలవని తెలిపారు. రాయలసీమలో మరమ్మత్తులేక పాడుపడిన చెరువులు, వానలు చాల ఉన్నాయని, వాటి మరమ్మత్తుకు కావలసిన సిబ్బంది అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలనుండి తయారైవచ్చే వారి వల్ల సమకూరుతుందని మంత్రిగారు చెప్పారు.

7 తే ఉదయం మంత్రిగారు కోయిలకుంట్ల తాలూకాలోని పాలేరు నదిపైకట్టబోవు వంతెనకు శంకుస్థాపనచేయటానికి వెళ్లారు.

మద్యనిషేధం అమలుకు ఏర్పాట్లు

మదరాసు, మే 9: నేలు, కోయంబత్తూరు, ఉత్తర ఆర్కాటు చిత్తూరు జిల్లాలలో ఎక్సైసు సిబ్బందితో నిర్వహించుచున్న ప్రొహిబిషన్ స్టేషనులను పూర్తిగా రద్దుచేసి ఆ జిల్లాలలో మద్యనిషేధపుటమలు పనిని పోలీసుకు అప్పగించవలెనని నేడు సెక్రటేరియట్‌లో జరిగిన సమావేశములో నిశ్చయించిరి.

ఈ అదనపు కార్యనిర్వహణకు తగినంత ఈ నాలుగు జిల్లాలలో పోలీసు సిబ్బందిని హెచ్చించెదరు.

సమావేశమునకు ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామి రాజా, మద్యనిషేధ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డి రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ వి. యస్. కుప్పా వి. సి. యస్. పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు శ్రీ జి. దేవసహాయ్యగారు హాజరైరి.

వివిధ రాష్ట్రములలో మద్యనిషేధ పుటములు గురించి సమీక్షించి ఆంధ్రకాలు, క్రిందు పోలీసుకు అప్పగించిన సేలం, కోయంబత్తూరు, నార్తు ఆర్కాటు చిత్తూరు తిరుచినాపల్లి, రామనాథపురం, మధుర, నెల్లూరు గుంటూరు నుండి పరిశీలించిరి. ఈ 9 జిల్లాలలో అములు కార్యక్రమము పోలీసుకు అప్పగించినా ప్రక్కన ఎక్సైజు సిబ్బందితో ప్రొహిబిషన్ స్టేషనులు కూడ వుంటూవచ్చును.

నేటి సమావేశములో సేలరి, కోయంబత్తూరు, నార్తర్కాటు, చిత్తూరులలోని ప్రొహిబిషన్ స్టేషనులను పూర్తిగరద్దు చేయవలెనని నిశ్చయించబడినది.

ఆంధ్ర కాంగ్రెస్ నాయకులలో విభేదాలు

అనంతశయనంగారి విజ్ఞప్తి

చిత్తూరు, మే 8: చిత్తూరు పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యమున ఇక్కడ 5 వ తేదీన ఒక బహిరంగ సభ జరిగింది. కె. సి. వెంకట్రాజుగారు ఈ సభకధ్యక్షతవహించారు. డి. శ్రీనివాస అయ్యంగార్ ప్రారంభోపన్యాసం చేశారు.

అనంతరం పార్లమెంటు డిప్యూటీ స్పీకరు అనంతశయనం అయ్యంగారు ఉపన్యసిస్తూ ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాలు ఇటీవల అల్పసంఖ్యాకుల రక్షణ విషయమై చేసుకున్న ఒడంబడిక ఉభయ దేశాలకు శ్రేయస్కరమని, దాని ఆచరణ సరిగా జరిగేటట్లు ప్రజలంతా తోడ్పడాలని చెప్పారు. ఆంధ్ర కాంగ్రెస్ నాయకుల్లో కలిగిన విభేదాలను తొలగించుటకు ప్రయత్నాలు జరుగుతున్నవనీ, యిక మీదట యిలాంటి విభేదాలు రాకుండా చూడాలని ఆయన అన్నారు.

పట్టణ కాంగ్రెసు కార్యదర్శి విశ్వనాథంగారి అభినందనాలతో సభ ముగిసింది.

చిత్తూరు తాలూకా కాంగ్రెస్ ఆధ్వర్యాన అరగొండ గ్రామంలో 7 వ తేదీన కె. సి. వెంకట్రాజుగారి అధ్యక్షతన ఒక బహిరంగ సభ జరిగింది. కంట్రోళ్ళను ఎత్తివేయాలని, ప్రబలిపోతున్న లంచగొండి తనమును ప్రభుత్వం అరికట్టాలని, కేంద్ర మంత్రివర్గంలోకి ఆంధ్రులను ఒక్కరినైనా తీసుకోక పోవటం అన్యాయమనీ, ఎ. రాజారెడ్డి, విశ్వనాథం, కె. జి. నరసింగరావుగార్లు ఉపన్యసించారు

ఈ సభలో అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ ఆహార ధాన్యాల మీద తప్ప మిగతా వాటిమీద కంట్రోల్ ఎత్తివేయవచ్చునని తమ అభిప్రాయం తెలిపారు. ఆహార ధాన్యముల మీద కంట్రోళ్లు ఇప్పట్లో తొలగించటం మంచిది కాదని ఆయన అన్నారు.

(స్వ. వి.)

గ్రామాలపై దాడికి కమ్యూనిస్టుయత్నాలు

గ్రామరక్షణ దళాల జాగరూకతవల్ల విఫలమైనవి

నందిగామ, మే 9: నందిగామ తాలూకా కొనకంచి గ్రామంపై మొన్న రాత్రి 8 గంటల సమయంలో గ్రామంయొక్క నాల్గు వైపులకు నాల్గుజట్లుగా మంచి ఫోకస్‌యిచ్చు టార్చిలైట్లు వేయుచూ గ్రామములోనికి జొరబడి భీభత్సముచేయ సంకల్పించి వచ్చిన కమ్యూనిస్టు గుండాలను కాపలా కాయుచున్న గ్రామరక్షక దళాల కాంగ్రెసు సేవాదళమువారలు ధైర్యముతో వెంటాడి గ్రామములోనికి రానివ్వకుండా తరిమివేశారు. కమ్యూనిస్టులు సుమారు 4 గంటలసేపు గ్రామములోనికి చొచ్చుకొన ప్రయత్నించి విఫలులగుటకు సేవాదళము గ్రామరక్షణ దళముల కృషియే కారణము. ఆరాత్రియే డబ్బాకు పల్లి, కనికనపాడు గొల్లపాలెముక్కల, గ్రామాలపైకూడా కమ్యూనిస్టులు లైట్లు వేసినట్లు గ్రామరక్షక దళాలవారి ధైర్యసాహసాల ప్రదర్శనా ఫలితంగా వారు పలాయనమాత్ర మవలంబించినట్లు తెలయవచ్చింది.

నిన్న రాత్రి పోలీసుస్టేషను గల చెర్వుకొమ్మూరు లెంపైనూ కూడా యిదే విధముగా లైట్లు వేసిరట.

రైతులకు ఎరువుల పంపకం

నిడదవోలు తాలూకాలో ఏర్పాట్లు

నిడదవోలు, మే 8: మద్రాసు ప్రభుత్వ సూతన ప్రణాళిక ననుసరించి ఎరువులను రైతులకు పంపకచేయు నిమిత్తం యీ తాలూకాలోని నాలుగు ఫిర్కాలలోనూ నాలుగు సహకార సంస్థలను జిల్లా డిప్యూటీ రిజిస్ట్రారుగారు నియమించారు నిడదవోలుకు సహకార మార్కెటింగు సంఘం, కొవ్వూరుకు రంగరాయ సహకార రూరల్ బ్యాంకు, కొవ్వూరు సహకారసంఘం, పెల్లంట్ల సహకారసంఘం ఇవి పైవాగ్దానికి ఆమోదించి వగైరా యీరువులు యిచ్చి రైతులకు పంపకం చేయుచున్నట్లు తెలియుచున్నది

(స్వ. వి.)

సహజ శక్తి

ఆయుర్వేద శాస్త్రములోని రహస్యములు మహత్తరమైన శక్తికలవి. శరీర దారుఢ్యాన్ని కాపాడుటకు, శక్తిని పెంపొందించుటకు, ఆరోగ్యమును క్రమపద్ధతిని ఉంచుటకు చక్కని గుణగల రసాయనములు ఈ శాస్త్రమున చెప్పబడినవి. ఆధునికశాస్త్రము శరీరమునకు అత్యవసరమైన లోహములకు, పంచదారకు, విటమిన్లకు చెల్లెనిన్చుటతప్ప వేరేమియూ చేయలేదనుట అతిశయోక్తిగాదు. ప్రాచీనపద్ధతులంటే ఆరోగ్యమును పెంపొందించుటకు సరియైన మార్గములు చెప్పబడినవి. శాస్త్రపద్ధతుల ప్రకారం శోధింపబడ్డ మూలరసాయనములు ఖుళుకుభేదము లేకుండా ఎల్లవేళల తాజాఫలములు లేనిలోటును తీర్చగలవు.

మీ గాఢ దప్పికను తీర్చి మీకు తృప్తినిచ్చుటకు ఇదొక అల్పాహారం

గులాబ్: వికసించిన గులాబిపుష్పముల మాధుర్యమును విరజిల్లు మధుర రసం

నారంగ్: మధురమైన కవలాఫలము యొక్క చక్కని సారం

అమోద్: మంచి సువాసనలచే భాసించు దానిమ్మపండ్ల రసం

చందీర్: శక్తికి పునరుత్సాహము నిచ్చు చల్లదనము కలిగిన సువాసనాపూరితమైన వట్టివేళ్ల రసం

తుషార్: తమాషాగా వివిధ రుచులను మిళితపర్చిన నిమ్మరసం

దక్కన్ ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ లిమిటెడ్, హైదరాబాద్ (దక్కన్)

ఉత్తరసర్కారులకు సోల్ ఏజంటు: శ్రీ చల్లపల్లి కృష్ణమూర్తి, బక్కింగ్‌హాంపేట, బెజవాడ.



మైయర్సు పంపులు ప్రపంచములో తెల్ల మొదటివిన్నిక అగుటకుముఖ్య కారణమేమనగా, ప్రతి అడ్డుకములోను జీవితపర్యంతం అవి సేవచేయుట కలిగియున్నది. మైయర్సు ఒక పెట్టబడియగుటలో ఆశ్చర్యంలేదు. సోల్ ఏజంట్లు: .....

వాటర్ సప్లయి స్పెషలిస్ట్సు లి.
23-24 సెకండ్ లైన్ బీచ్, మదరాసు.

బాల్యదశయందున్న లివర్ ఆరోగ్యమే, జీవిత ఆయురారోగ్యమునకు ముఖ్యకారణము!

పీ బిడ్డ బాల్యదశలో పొంజబడేజాగ్రత్తలేదనే, ఆతని జీవితపర్యంతమైన యారోగ్యము ప్రారంభమునకు ఆధారపడియుండును. లివర్ సంబంధమైన వ్యాధి బాల్యదశయందు అంకురింపవచ్చును. దాన్ని నిర్లక్ష్యముచేయక తక్షణమే కనుగొని, చికిత్సచేసినయెడల, త్వరితముగా కుదురగలదు. అన్యత్రచేసిన, నెలలుపర్యంతం మర్మరమైన జబ్బుకు కారణమగును. పిల్లవాడు సలక్షణంగా కాపాడబడును. సక్రమమైన వైద్య పరీక్షి అవసరం.

లివర్ వ్యాధిని నివారించండి

పిల్లలు లివర్ వ్యాధి విషయములో జమ్మీవారు పొందిన అనుభవ విజ్ఞానము, సుమారు 10 సంవత్సరములుగా వారు సమ్పాదించుకొని, అత్యుపయోగకరమైన పరిచయము. ఈ వ్యాధి లక్షణములు, వారుంగా కాపాడుటనుగురించి, వారి వైద్యులనుండి మీరు పొందవచ్చును. జమ్మీవారి వైద్యశాలల్లోనుండే డాక్టర్లలో సంప్రదించినా లేక వ్రాసినా, వారి సలహాను పొందవచ్చును. పిల్లలకు, లివర్ వ్యాధిరక్షణకు, వారి లివర్ హ్యూర్ (సిరప్) ఉపయోగపడును. ప్రత్యేకపద్ధతిలో పేలాడిపిల్లలచేతపాడి, మామూలు ఆరోగ్యస్థితికి తెచ్చుటలో, లివర్ హ్యూర్ ఉపయోగపడుచున్నది.

జమ్మీవారి
లివర్‌క్యూర్

లివర్, స్ప్లీ

మెషినరీ అమ్మకము

దిగువ తెలిపినవి వెంటనే జలివరికి కొనుము. 4 YHR రష్టన్, 12/14 H. P HDL క్రాస్లీ 6 H P. లిస్టర్ వరకు ఇంజిన్లు కావలిన జనరేటింగ్ ఇంజనులు యీ సంతకమున ఇలివరికి లభించును. 10 H P. 12/14 H P "S" రష్టన్, 1 XHR & 4 H. E. రష్టన్. 12/13 H. P. రేమండ్ 15 H. P A. L S I. & 10 H P. N S L. I. బాక్ స్టోన్, 10 H. P. యూనిప్రోట్ యింజన్లు. కావలసినవారు మాకు వ్రాయండి.

TEE N BEE MILL STORES,
Post Box No. 1756,
55, Thambu Chetty Street, Madras
(Tel: "SHAFTINGS")

టెండరు నోటీసు

హిందూపూర్ మునిసిపాలిటి,
హిందూపూర్.

దిగువ తెలిపిన పనికి సీలు వేసిన టెండర్లు 22-5-50 సా. 4 గం.లవరకు, హిందూపురం మునిసిపాలిటీ కమీషనరు గారిచే తీసుకొనబడును. పని వివరములు, టెండరు డాక్యుమెంట్లు రు 3/-లు చెల్లించి దరఖాస్తునిచ్చి కమీషనరు గారి వద్దనుండి పొందవచ్చును.

1. ఫస్టుక్లాస్ హిందూ బాలుర పాఠశాల అదనముగా ఒక బ్లాకు కట్టుట. రు.71,800/-

వి. ఎస్. డి' సౌజా,
కమీషనరు 6-5-50.

కలకత్తాకు



విమానపు చార్జీల తగ్గింపు

బెంగుళూరు నుండి - కలకత్తా	రు. 230/-
మద్రాసు నుండి - కలకత్తా	రు 195/-
విశాఖపట్టణం నుండి - కలకత్తా	రు 105/-
భువనేశ్వర్ నుండి - కలకత్తా	రు 55/-

ఎయిర్వేస్ (ఇండియా) లి.
కన్నమెర అనెక్సు - మదరాసు.
2, మహాత్మాగాంధీరోడ్డు, బెంగుళూరు.

ఉద్యోగం లేకుండ వున్నారా?
రు. 50,000
కావలెను. మంచి జీతం, కమిషన్, ప్రయాణం ఖర్చులిస్తారు, క్రొంగొత్త కళలు, రిస్టువాచీలు, ప్లాస్టిక్ సామానులు అమ్మటానికి ఏజంటు కావలెను. శాంపిల్సు, పరతులకు వ్రాయండి.
Bansal Brothers,
Bara, Kothi Mem (A.P.M), Delhi.

మలబద్ధకపు
ఉపద్రవము లంతకు ముందించుము
వైద్యశాస్త్రత్యాగ ఆమోదింపబడిన చికిత్స తిరిగి చక్కపరచును.

నాగరక ప్రపంచమున మలబద్ధకము గొప్ప ప్రమాదకరమైన వ్యాధులకు మొదటిదని వాక్రిల్ అంగీకరిస్తారు. దానికి మంచి ప్రత్యేకమైన బైల్ టీస్సు అని వైద్యపరీక్షలవల్ల రుజువైనది.

బైల్‌టీస్సు ఆహార రోగమును శుద్ధపరిచి ఉత్తేజ పెడుతుంది. ఈ విధంగా బైల్‌టీస్సు, మలబద్ధకము, దైర్యము, తలనొప్పి, అజీర్తి, కడుపుబ్బరము, అలసట రకరకాల సంబంధములు కారణమైన జబ్బును పోగొట్టును.

బైల్‌టీస్సు వల్ల స్త్రీలు ఆకర్షణీయముగాను మంచి వికాసముగను నుండెదరు. ఇది శాస్త్రీయ పద్ధతి ఆమోదింపబడిన పిటుంబు బానిస్ విశేషనామము. మీరు మందుల దుకాణంలో బైల్‌టీస్సు కొనండి. వివరములకు:

దాదా & కో, నైనియప్పనాయకన్ వీధి, మద్రాసు.

"ప్రభుత్వంద్వారా అస్పృశ్యతా నివారణ సాధనే గాంధీసంఘ కార్యక్రమం"

గోపరాజు రామచంద్రరావుగారి ప్రకటన

విజయవాడ, మే 8: "అహింసా పద్ధతులతో మన సమస్యలను పరిష్కరించుకొనుటకూ, శాంతి సౌఖ్యములవైపు పురోగమింప గాంధీ సంఘములను నిర్మించుకొనుచున్నాము. ఆర్థిక సమానతకానీ సంఘ సంబంధములలో అహింస స్థిరముగా నిలవజాలదని గాంధీజీ చెప్పిన మాటలలోని సత్యము నానాటికీ స్పష్టపడుచున్నది. ప్రభుత్వ శాసనముద్వారా వచ్చిన మార్పులకే స్థిరత్వము ఉండును. అట్టి మార్పులను సాధించుటే గాంధీసంఘపు ముఖ్యకార్యక్రమము. అందుచే గ్రామగ్రామములలో గాంధీసంఘముల కేర్పాటుచేయు కోరుచున్నాను" అని పటమట [విజయవాడ] గాంధీసంఘ అధ్యక్షులైన గోపరాజు రామచంద్రరావుగారు ప్రకటిస్తున్నారు.

ఇది వారి పూర్తి ప్రకటన: అహింసా విధానంతో స్వరాజ్యాన్ని, ప్రతిష్ఠను సంపాదించిపెట్టినట్టి, స్వరాజ్యం వచ్చిన తర్వాత అహింసలో పౌరప్రజల విశ్వాసం సన్నగిలింది. అంతకంతకు తమ సుత సమస్యల్నీ, ఆర్థిక సమస్యల్నీ పరిష్కరించుకోవానికి హింసామార్గాల్ని ప్రోత్సహించారు. అహింసాప్రవృత్తియు గాంధీ మహాత్ముని ఆదారిలో హత్యచేశారు. పెత్రోమనుష్య దేశం అల్లకల్లోలంగా ప్రవేశించి చివరకు పాకిస్థానులో యుద్ధం ప్రకటించే ప్రమాదంవరకు పోయింది. అట్టి క్లిష్టస్థితిలో మన ప్రధాని నెహ్రూ గత చరిత్రనూ, గాంధీమహాత్ముని జ్ఞప్తికి తెచ్చుకొన్నారు. అహింసవైపు మరలేరు. పాకిస్థాను ప్రధానితో సంప్రదింపులు జరిపియుద్ధ ప్రమాదాన్ని తప్పించారు. ఆందోళనపడి అహింసను వదిలితే వచ్చే ప్రమాదాలనూ, మళ్లా అహింసను అనుసరించడంచేత వచ్చే లాభాలనూ గత మూడేళ్ళ చరిత్ర బుజువు చేస్తున్నది. అహింసాసిద్ధాంతాన్ని దేశదేశాలకు అందజేసి ఆటంబాంబును నిష్ప్రయోజనం చేసేదానికి బదులు భారతప్రజలు గాని, ప్రభుత్వంగాని హింసావిధానాన్ని అనుసరించటం నాగరికతకే నష్టం. అందుచేత అహింసా విధానానికి బలం చేకూర్చి, అహింసాపద్ధతులతో మన సమస్యల్ని పరిష్కరించుకుంటూ శాంతి సౌఖ్యాల వైపు పురోగమించుట జరగడానికే గాంధీ సంఘాలను నిర్మిస్తున్నాము.

తన జీవితంలో అడుగడుక్కీ అహింసా మార్గాన్ని అవలంబిస్తూ దానిలోని సాధక బాధకములను కనిపెట్టిన గాంధీమహాత్ముని ప్రబోధాలు మాకు మార్గదర్శకములు. అభివృద్ధిని గమనిస్తూ, అవసరమగు మార్పులను చేసుకుంటూ గాంధీమహాత్ముడు నడచిన రీతిగానే గాంధీసంఘాలు కూడా పరిస్థితుల మార్పులను గుర్తిస్తూ అహింసామార్గాన ఎప్పటికప్పుడు సాగిపోతాయి.

సమానతలు, అందులో ముఖ్యంగా ఆర్థిక సమానత, రానిదే సంఘసంబంధాలలో అహింస స్థిరముగా నిలవదని నిర్మాణ కార్యక్రమములోని 13 వ సూత్రంలో గాంధీమహాత్ముడు చెప్పిన మాటలలోని సత్యము నానాటికి స్పష్టపడుచున్నది. అందుచేత ఆర్థిక అవకాశాలలోను, గౌరవ మర్యాదలలోను ఇప్పుడున్న ఎక్కువ తక్కువలను చరిదిద్దుటకూ, సమానతలను ఏర్పరుచుటకొరకు ఎప్పటికప్పుడు అవసరమగు కార్యక్రమములను గాంధీసంఘము నిర్ణయించుకొనుచుండును.

ఏ మార్పు అయినను ప్రభుత్వ శాసనం ద్వారా వచ్చినప్పుడే దానికి స్థిరత్వం ఉండు లేకపోతే ప్రజలందరకు అందుబాటులోకి వచ్చును. కనుక ప్రభుత్వంద్వారా సమానతలను సాధించుట గాంధీసంఘం ముఖ్య కార్యక్రమం. ఇట్లు ప్రభుత్వం ద్వారా అహింసా విధానంతో సమానతలను సిద్ధింపచేయుటకు గాంధీజీ చూపిన పద్ధతులను అవసరమగు మార్పులతో గాంధీ సంఘం అనుసరిస్తుంది.

పైన చెప్పబడిన ఆశయము, విధానము, కార్యక్రమము చేటి భారతదేశ పరిస్థితులకు అత్యవసరమనియూ, అవి ప్రజాహితమును బట్టియగలవనియు ఆశిస్తూ మీరు పటమట (విజయవాడ)లో గాంధీ సంఘమును స్థాపించినారు. గ్రామగ్రామములలో గాంధీసంఘములను నెలకొల్పి అహింసా ఉద్యమమునకు, సమానతల స్థాపనకు తోడ్పడుమని కోరుచున్నాము. త్వరలోనే ఇట్లు యేర్పడిన గాంధీసంఘములను ఒకచోట చేరపరచి ఈ నాటికి కొనసాగిన కార్యక్రమములోని వివరములు నిర్ణయించుట మనకు.

శ్రీ బంగి శ్రీహరిరావు
నాయుడుగారు

శ్రీబండి శ్రీహరిరావు నాయుడుగారు, ఆంధ్రవిశ్వవిద్యాలయం సభ్యులు గా శ్రీమతి కాపుని బంగారు నాయుడు గారిచే 15 సెక్షను ప్రకారము [illegible] బడిరి.

రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

చిత్తూరు తీర్మానాన్ని బలపర్చటానికి సర్వ సమ్మతి

విజయవాడ, మే 10: ఆంధ్రదేశంలో కమ్యూనిస్టు ప్రమాదాన్ని అరికట్టే విషయంలో రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గం ఆమోదించిన చిత్తూరుపురాపరిలో చేసిన తీర్మానాన్ని బలపర్చవలసిందని సంబంధించి ఎమ్. నాగేశ్వరరావుగారు తెచ్చిన ఒక తీర్మానపు నోటీసు రాష్ట్ర కార్యవర్గం నేటి ఉదయం ఇక్కడ సమావేశమైనప్పుడు వచ్చింది.

నాగేశ్వరరావుగారి తీర్మానాన్ని పెక్కుమంది కాంగ్రెసు సభ్యులు ఆమోదించలేదు.

(ఆంధ్రలో కమ్యూనిస్టు కల్లోలిత ప్రాంతాలను కేంద్రప్రభుత్వం పాలించాలని చిత్తూరు తీర్మానం)

ఆంధ్రలో పంచాయతీ ఎన్నికలను జరపటానికి కార్యవర్గం కార్యక్రమాన్ని తయారుచేసింది. నామినేషన్లకు మే 19, 20 తేదీలు, పరిశీలనా సంక్షిప్తం మే 23 న ఆనామినేషన్లను ప్రకటించటానికి కార్యవర్గం నిశ్చయించింది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సర్వసమావేశం లేవు జరుగుతున్నది. చిత్తూరు తీర్మానాన్ని బలపరుస్తూ ఒక సమగ్ర తీర్మానాన్ని నేటి సర్వసమావేశంలో ప్రవేశపెట్టడానికి కూడా కార్యవర్గం నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

బల్లుఖానుడు పాలెం కమ్యూనిస్టు అరెస్టు

తెనాలి, మే 8: బాపట్ల తాలూకా బల్లుఖానుడుపాలెం వాస్తవ్యుడు పగారిలో మన్న పెద్ది వెంకటరత్నం అను కమ్యూనిస్టును తెనాలిలో మొన్న సాయంకాలం పట్టణ సర్కిలు ఇన్‌స్పెక్టరు బి. వీరాస్వామి నాయుడుగారు అరెస్టు చేసి స్థానిక సబ్ జైలులో రిమాండులో నుంచారు.

కోగంటి నరసింహారావు విడుదల

లోగడ తెనాలి మారిసుపేటలో కమ్యూనిస్టు అని అరెస్టు గావింపబడిన కోగంటి నరసింహారావు కాంగ్రెసువాదియని పట్టణాజిల్లా కాంగ్రెసువారు సర్టిఫికెట్టు ఇచ్చినందున విడుదల చేయబడినారు. (స్వ వి.)

గ్రామాల్లో వేళీయవైద్య చికిత్సాలయములు

సుదంపుడు, మే 10: ప్రభుత్వము ఈ దినంధ్రలములలో వేళీయవైద్య చికిత్సాలయములను ఏర్పరచుటకు ఏర్పాటును తీసుకుంటున్నది.

నుంటూరు జిల్లాలోని జంపని, నాగులుప్పాడు, హనుమాపురం నిడమానూరు గవర్నరు వారిపాలెం.

నెల్లూరు జిల్లాలోని: ముదివర్తిపాలెం, వాకాడు, ముసునూరి వారిపాలెం.

కృష్ణాజిల్లాలోని: కొంపిచర్ల, పమర్రు, నిడ్రగ్రు, రామసముద్రం.

పశ్చిమగోదావరిజిల్లాలోని: కాపవరం.

ఆనంతపురం జిల్లాలోని: పలమనేరు, ఆమిరాల, కల్లుమర్రి రోళ్ళకుంట, తిమ్మంపల్లి.

ఈ చికిత్సాలయములలో పని చేయు గ్రామస్థులకు, సంక్రమాలకు 1950 ఏప్రిలు 1 నుండి విరామమ్ము ఇవ్వవలసిందిగా ప్రభుత్వము ఉత్తర్వు చేసెను.

నెల్లూరుజిల్లా కార్మిక పాఠశాలలో పాధ్యాయ సంఘ వార్షికోత్సవం

నెల్లూరు, మే 10: జిల్లా కార్మిక పాఠశాలలో ఉపాధ్యాయసంఘ వార్షికోత్సవం నెల్లూరు పురపాలకంలో ఆదివారం ఉదయం [illegible] గారి అధ్యక్షతన మున్న జరిగింది. పథమ రాష్ట్రపతి అధ్యక్షులను వి. వి. గిరిగారు ప్రారంభించి కార్మిక పాఠశాలలో పాధ్యాయుల హక్కులను గురించి ప్రసంగించారు. కార్మిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు [illegible] ఇన్‌స్పెక్టరు ఎం. [illegible] ఉపాధ్యాయుల [illegible] తదితర సన్నివేశాలు [illegible] విద్యాశాఖవారు ఏ. [illegible] ఆధ్వర్యంలో జరిగినవి.

ఆంధ్రవిశ్వవిద్యాలయ పరీక్షాఫలితాలు

ఇంజనీరింగు మొదటి పరీక్ష

I వ భాగం

1 2 4.5 7.13 16 20 21 22 23 24 26 28 29 32 33 35 36 37 38 40 46 47 48 49 50 55 57 58 60 62 63 65 67 68 69 70 71 73 78 80 81 82 83 84 86 87 88 89 90 94 95 96 97 98 99 101 102 103 104 105 106 108 109.

లెక్కలు 1 సూత్రం: 11 12 14 17 18 19 25 30 31 34 42 43 44 45 51 54 56 61 66 75 77 93 100

లెక్కలు 2 సూత్రం: 11 12 14 18 31 42 43 51 54 56 61 64 65 75 76 77 85 91 93.

ఫిజిక్స: 8 9 11 12 17 18 19 25 30 31 34 42 44 45 52 54 56 61 64 75 76 85 91 93 100.

కెమిస్ట్రీ: 9 11 12.14 17 18 25 30 31 34 41 42 43 44 45 51 52 54 56 61 64 66 75 76 77 91 93 100.

ఆస్టయిదు మెకానిక్సు సూత్రం: 8 9 11 12 14 17 18 19 25 30 31 34 41 42 43 44 45 51 52 54 56 61 64 65 75 76 77 85 91 93 100.

సివిల్ ఇంజనీరింగు:

8 9 11 12 14 17 18 19 25 30 31 34 41 42 43 44 45 51 52 54 61 64 65 75 76 77 85 91 93 100.

మెకానికలు ఇంజనీరింగు. 1, ఎలక్ట్రికలు ఇంజనీరింగు 1: 8 9 11 12 14 17 18 19 25 30 31 34 39 41 42 43 44 45 51 52 54 61 64 75 76 77 85 91 93 100.

ప్రాక్టికలు జామిట్రీ: 8 9 12 18 19 25 30 34 39 44 52 56 64 65 75 76 77 85 91 100.

బిల్డింగు డ్రాయింగు: 8 9 11 12 14 17 18 19 25 30 34 39 41 42 43 44 45 51 52 54 56 61 64 66 75 76 77 85 91 92 93 100.

మెషీను డ్రాయింగు: 8 9 11 12 14 17 18 19 25 30 31 34 39 41 43 44 45 51 52 54 56 61 64 66 75 76 77 85 91 100.

సర్వే: 8 9 11 14 19 25 30 31 34 39 41 42 43 44 45 51 52 54 56 61 64 75 76 77 85 91 93 100.

నక్షాపాస్: 8 9 11 12 19 25 30 31 34 39 41 42 43 44 45 51 52 54 56 64 66 76 77 91.

ఈ దినపు నెంబరుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

3 10 15 27 58 59 74 79 92 107.

2 వ భాగం పాత నిబంధనలు

1 వ తరగతి: 115 116 117 118 119 120 121 123 125 127 129 130 131 133 135 136 137 139 140 141 142 143 144 145 146 150 151 152 157 160 161 166 267 171 174 176 177 178 183 184 185 186 191 194 197 200 201 202 204 208 209 211 217.

2 వ తరగతి: 110 111 112 113 114 122 124 126 128 132 134 138 147 148 149 153 154 155 156 158 159 161 162 164 165 168 169 170 172 175 179 180 181 182 187 188 189 190 192 193 195 196 198 203 205 206 207 210 212 213 214 215 218 219 220 221 223 224 225 226 227 229 230 231 232 233 234 235.

బి. ఇ. డిగ్రీ

I వ భాగం

సివిలు శాఖ

238 239 240 243 245 246 247 248 249 250 255 256 258 259 261 262 263 265 266 267 269 270 273 274 275 276 278 280 283 284.

లెక్కలు సూత్రం: 237 254 260 268 281 282.

తిరగతి సూత్రం: 237 244 254 257 260 268 277 282.

హైడ్రాలిక్స: 244 260 277.

వర్కుషాపు: 237 244 254 257 260 268 277 281 282

సివిల్ ఇంజనీరింగు 1: 237 244 254 257 260 268 281 282.

సి. ఇంజనీరింగు 2: 237 244 254 257 260 268 277 281 282.

పవర్ 1: 237 244 254 257 260 268 277 281 282

డ్రాయింగు: 237 244 254 257 268 277 281 282.

అనువాదంపరీక్షసూత్రం: - 237 244 254 257 260 268 277 281 282.

మెకానికలు శాఖ

285 289 291 292 296 299.

లెక్కలు: - 285 287 288 293 297 300

తిరగతి: - 287 288 293 295 300

హైడ్రాలిక్స: - 287 288 293 295.

హీటు ఇంజనులు: - 285 287 288 293 297 300

[illegible] 1: - 286 288 293 295 297 300.

బాయిలర్లు: - 285 287 288 293 295 297 300.

ఎలక్ట్రికలు మెకానికలు: - 287 288 293 295 297 300

మెషీను డ్రాయింగు: - 286 287 288 293 297 300.

వర్కుషాపులు: 285 287 295 297 300.

ఈ నెంబరు తరువాత ప్రకటించబడును: 290.

ఎలక్ట్రికలుశాఖ

302 303 304 305 306 308 310 311 312 313 314 315 318 321 322 323 326 327.

లెక్కలు: 317 319 320 324 325.

తిరగతి: 317 319 320 324 325.

హైడ్రాలిక్స: 307 319 320 324 325.

మెకానికలు లెక్కలు: 307 317 319.

ఇంజనీరింగు ఎలక్ట్రికల్స: 307 317 319 320 324 325.

ఎలక్ట్రికలు ఆపరేటసు: 307 317 319 320 324 325

డ్రాయింగు: 307 317 320 నుండి 325.

వర్కుషాపులు 1: 307 317 319 320 324 నుండి 325.

ఇంజన్లు ఎకనమిక్సు: 307 317 319 320 324 నుండి 325

I వ భాగం (ప్రాతినిబంధనలు)

సివిలు బ్రాంచి

2 వ తరగతి: 328.

ఎలక్ట్రికలు బ్రాంచిలో ఎవరు ప్యాసు కాలేదు.

2 వ భాగం (ప్రాతినిబంధనలు)

సివిలు శాఖ

1 వ తరగతి ఆనర్సు: 330 331 332 335 339 342 344 345 347 348 349 350 352 357 361 363 364 365 366 370 374 376.

1 వ తరగతి: 334 335 337 340 341 343 346 353 354 355 356 359 367 368 371 372 373 375 377 378.

2 వ తరగతి: 333 338 351 358 360 362 369

మెకానికలు

1 వ తరగతి, ఆనర్సు: 382 385.

1 వ తరగతి: 381 384.

2 వ తరగతి: 380 383 386 387 388 389 390 391.

ఎలక్ట్రికలు

1 వ తరగతి ఆనర్సు: 396 397 400 404 406.

1 వ తరగతి: 395 399 403 407 408 409.

2 వ తరగతి: 393 393 394 398 401 402 405.

బి. ఎస్. సి. వ్యవసాయం

మొదటి పరీక్ష

3 4 5 7 11 13 16 17 18 21 23 25 27 28 31 32 37 38 42 43 45 46 47 48 49 53 54 55 56 57 59 60 62 63 64 66 68 69 72 73 74 75 76 77 78

వ్యవసాయం సూత్రం: 1 8 10 12 14 15 19 20 22 24 26 29 30 33 34 35 39 50 51 52 58 61 65 71

బాటనీ: 1 12 15 19 20 22 24 26 29 30 34 39 52 58 65

మట్టి కెమిస్ట్రీ: 1 8 10 14 19 20 22 26 29 30 33 34 39 41 65 67 71.

జంతుశాస్త్రం: 1 10 15 19 20 22 26 29 30 33 34 35 39 50 52 58 61 67 71.

వ్యవసాయపు ఇంజనీరు: 2 8 12 14 15 35 40 51 52 58 65 71

ఈ 6-70 నెంబరుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

2 వ పరీక్ష

79 81 82 83 84 85 86 87 89 90 91 92 93 94 96 97 99 100 102 103 104 105 107 108 110 114 120 123 125 126 128 129 131 132 134 135 136 137 140 141 142 144 147 148 149 152 155 156 157 159 162 163 164 165 166 167.

స్టాంట్సు సూత్రం: 88 95 98 101 106 109 111 112 115 116 117 118 119 122 124 127 130 133 138 143 145 150 151 153 154 154 158 160 161.

బాటనీ సూత్రం: 95 98 101 106 111 112 113 116 116 117 118 119 121 122 124 127 130 139 143 145 146 150 151 153 154 160 161 169.

వ్యవసాయ కెమిస్ట్రీ: 80 138 89.

ఎంటమాలజీ: 95 98 101 106 111 112 115 116 117 118 119 121 122 124 127 130 133 138 139 143 145 146 150 151 153 154 158 160 161.

వ్యవసాయపు ఇంజనీరింగు సూత్రం: 80 83 95 98 101 106 111 112 113 115 116 117 118 119 122 124 127 130 138 139 143 150 151 153 154 160 161.

ఆఖరు పరీక్ష

2 వ తరగతి: 170 171 172 173 174 175 176 177 178 179 181 182 183 184 185 186 187 188 189 190 191 193 194 195 197 198 200 201 203 205 209 213 215 216 219 221 222 223 224 225 226 227 228 229 230 231 232 233 234 235 236 238 239 240 241 242 244 245 246 247 248 249 251 252 253 255 256 258 259 260.

హార్టికల్చరు: 180 192 196 199 202 204 206 207 208 210 211 212 214 217 218 220 237 243 254.

ఎకనమిక్సు సూత్రం: - 180 196 204 207 208 210 211 212 217 218 220 237 243 250 254.

డయిరింగు: - 180 192 196 199 204 207 210 211 212 217 218 220 243 250 254

బాటనీ: 192 196 199 202 204 207 208 218 237 243 250 254

కెమిస్ట్రీ: - 180 193 199 202 204 205 210 211 218 243

పశువుల హెచ్ జి 5: - 192 195 202 206 207 208 210 211 212 254

ఒరిస్సా ముఖ్యమంత్రి పదవి ఎవరికి?

కాంగ్రెసుపార్టీ వర్గాలలో తీవ్ర చర్చలు

కటక్, మే 10: [illegible] ఒరిస్సా ముఖ్యమంత్రిగా ఎవరిని ఎన్నుకోవాలనే సమస్యపై కాంగ్రెసు పార్టీ వర్గాలలో వర్గాలు కేంద్ర నాయకత్వంలో వర్గాలు. [illegible] ఎవరిని ఎన్నుకోవాలనే విషయమై కాంగ్రెసు అధ్యక్షులు నిర్ణయ లేదు తెలుస్తున్నది.

మంత్రివర్గాధ్యక్షులుగా [illegible] విశ్వనాథరావు, కేదార్ పండా, [illegible] కటక్ నగర్ మేయరు [illegible] ముఖ్యమంత్రి ఎన్నిక సమస్యపై స్వాధీనజనులు జరిగాయి. ప్రస్తుతం అభివృద్ధిశాఖా మంత్రిగా ఉన్న నిత్యానంద కనుగోలు కాంగ్రెసుపార్టికి జాతీయస్థాయిగా ఎన్నుకోవాలని, ఆయనే ముఖ్యమంత్రిని చేయాలని గ్రామీణులు సూచించినట్లు తెలుస్తున్నది.

కేంద్ర కాంగ్రెసుపార్టీ పరిశీలకుడు నాయకుని ఎన్నికలకే సూచనలు, నవ కృష్ణచౌదరికి, సత్యానందరావు పోటాపోటీ తీవ్రంగా ఉండేటట్లు కనిపిస్తున్నవి. మహాబాద్ కేంద్రవర్గానికు తమ రాజీనామా అందజేస్తారు. ఈ మర్నాడు ఆయన ఢిల్లీ బయలు దేరవచ్చు. క్రొత్త నాయకుని పిలిచి మంత్రివర్గం ఏర్పరచమని గవర్నరు 12 వ తేదీన ఆహ్వానిస్తారు. ఆరోజునే క్రొత్త మంత్రులు ప్రమాణస్వీకారం చేస్తారు. (స్వ వి)

లారీక్రిందబడి బాలికమరణం

నెల్లూరు, మే 9: నెల్లూరు ట్రంకు రోడ్డులో మొన్న సాయంకాలం 10 ఏండ్ల బాలిక లారీక్రిందబడి మరణించెను. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కావలెను

ఈ క్రింది స్థలములలో మా ఆంధ్ర దైనిక, పచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతభాగ్యతపై విక్రయించుటకు న్యాయవంతుల కావలెను.

1. పెదన (కృష్ణాజిల్లా)
2. బోలారు (మైసూరుస్టేట్)
3. శ్రీనివాసపురం (,,)
4. జమ్మలమడుగు (కడపజిల్లా)
5. జాన్పేర్ల (నైజాం సంస్థానం)
6. కందుకూరు (నెల్లూరు జిల్లా)
7. పమిడి (అనంతపురం జిల్లా)
8. బోడూరు (కడపజిల్లా)
9. నందలూరు (,,)
10. రాజంపేట (,,)
11. గుంతకల్లు (Gantakal)

అనంతపురంజిల్లా

వివరములకు

మేనేజరు,
ఆంధ్రపత్రిక, జి టి. మద్రాసు.



రాష్ట్రవార్తలు

చిత్తూరు

ఈ ఊరిలో సి. ఎమ్. ఆనందమొదలి అను వ్యాపారస్థుని అంగడిని మొన్న 4 వ తేదీన పోలీసు పబ్లిక్ స్పెక్టరు పి. సుబ్బయ్యగారు తనిఖీచేసి గల్లాపెట్టెలో 77 తులముల పైమూరు గంజాయి పట్టుకున్నారు. ఆ వ్యాపారస్థుని అరెస్టుచేసి కోర్టు వారికి కేసు దాఖలుచేయగా విచారణానంతరం ముద్దాయికి 50 రూ.లు జుల్మానా విధించారు.

వెంకటగిరి

ఈ ఫిర్కా యానాది సభ ఈ నెల ఒకటో తేదీన సుంకడివారి పల్లెలో కె. ఎల్. నారాయణరావుగారి అధ్యక్షతన జరిగింది. 2 వందలమంది యానాదులు హాజరయ్యారు. యానాదులు తమ సోమరితనమును, పిరికితనమును విడనాడి ఉత్సాహముతో ముందుకువచ్చి మిగతా జాతులతో సమాన స్థాయినీ సంపాదించుకోవలెననికె ఎల్. నారాయణరావు, పి. వెంకటస్వామిరెడ్డి, యింటి కృష్ణారావుగార్లు ఉద్బోధించారు. కందాళ నీనయ్యగారి అభివందనాలతో సభ ముగిసింది.

బందరు

ఈ నెల 2, 3, 4, 5 తేదీలలో తూర్పు కృష్ణా కాంగ్రెసు అధ్వర్యాన ఈమధ్య గంటి లింగయ్య, వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ, ఆకొమ్మరి నాగేశ్వరరావు, దుక్కిపాటి నాగేశ్వరరావు, వి. రామబ్రహ్మం, ఎమ్. అబ్దీనీదు, కె. ఆంజనేయులు, ఎమ్. ఫకీర్ రామదాసు, వెల్లంకి రామదాసుగార్లు గుడివాడ, కైకలూరు తాలూకా గ్రామాల్లో కాంగ్రెసు ప్రచారం చేస్తూ పర్యటించారు. వీరు కైకలూరు తాలూకాలో 10 గ్రామాలు, గుడివాడ తాలూకాలో 20 గ్రామాలు పర్యటించారు.

వీరవాసరం

మొన్న 7 వ తేదీన స్థానిక రామకృష్ణ హైస్కూలులో ఆదివి బాపిరాజుగారి అధ్యక్షతన సారస్వత సభ జరిగింది. మండలపర్తి ఉపేంద్రశర్మగారు ఆంధ్ర గద్య జాజ్వల్యమానమూర్తి ఉపన్యసిస్తూ, ప్రస్తుత ఆంధ్రకవిత్వము పెడదారులు త్రొక్కుతున్నదనీ, ప్రజలుపద్యంకంటే గద్యాన్నే ఎక్కువ ఆదరించవలెననీ చెప్పారు.

నిడదవోలు

స్థానిక హైస్కూలు శాఖ అసిస్టెంటు ఇంజనీర్ కార్యాలయమును యిక్కడనుండి కొవ్వూరుకు మార్చవలసిందిగా ప్రధాన ఇంజనీయర్ ఉత్తర్వులు జారీచేసిన దానిమీదట, కొవ్వూరు మార్గు మూల ప్రదేశమనీ, యీ కార్యాలయాధిపత్యావగల తాలూకాలన్నిటికీ నిడదవోలు కేంద్రస్థానము కనుక ఆకార్యాలయాన్ని ఇక్కడే ఉంచవలసిందని కోరుతూ స్థానిక యువక బృందంవారు వి. పురుషోత్తంగారి అధ్యక్షతన 7 వ తేదీన సభచేసి తీర్మానించారు.

కంబం

ఇక్కడకు 4 మైళ్ల దూరంలోగల పలెజంగంగుట్ట గ్రామంలో రహస్య రవాణాకు ఉద్దేశించబడిన 80 బస్తాల జొన్న ధాన్యాన్ని ఈ నెల 4 వ తేదీన ఫిర్కా పప్లయి అధికారి పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు.

కిర్లంపూడి

పుర ప్రముఖుల తరపున ఈ ఊరిలో మొన్న 5 వ తేదీన తొయ్యేటిభాను మూర్తిగారేర్పాటుచేసిన బహిరంగ సభలో జటూకల్లు భుల పురుషోత్తంగారు భగవద్గీతా సారమునుగూర్చి ఉపన్యసించారు. పురుషోత్తంగారు సాంఘికంగా తెలుసువారికి సహపంక్తిభోజనాన్నిగూర్చి బండారు తమ్మయ్యగారు రుపన్యసించారు.

తాడేపల్లిగూడెం

పశ్చిమ గోదావరిజిల్లా బోర్డు యెన్నికలు జరిగి సుమారు 8 మాసములయినప్పటికి, నేటివరకు ఉపాధ్యక్షుని ఎన్నిక జరుపకపోవుట చాలా శోచనీయమని, ఇకనైనా జాగుచేయక వెంటనే ఆ యెన్నిక జరుపవలసిందని స్థానిక హరిజన కాంగ్రెసు సభ్యులు తాడేపల్లి సుపలయ్యగారు జిల్లా బోర్డు అధ్యక్షునికి నోటీసు యిచ్చినట్లు తెలియుచున్నది.

వివాహోత్సవాలు

తెనాలి

ఈ నెల 7 వ తేదీన గుంటూరు జిల్లా బోర్డు అధ్యక్షులు నల్లూరి రాజయ్యచౌదరిగారి పెద్దకుమారుడు చిత్తరంజనచౌదరికి, కోగంటి వెంకటసుబ్బయ్యగారి కుమార్తె చి॥ సౌ॥ అన్నపూర్ణాదేవికి ఆర్యసమాజ పద్ధతిని వివాహం జరిగింది. ఎస్. జి రంగా, మంతెన వెంకట్రాజు, శరణు రామస్వామి చౌదరి మొదలగు పెద్దలు హాజరయ్యారు.

తెనాలి, అయితానగరం వాస్తవ్యులు నన్నపనేని లింగారావుగారి మరదలు చి॥ సౌ॥ పద్మాలకూంబసు, మోపర్రు వాస్తవ్యులు కె రంగయ్య చౌదరిగారి కుమారుడు లక్ష్మీనరప్రసాద్‌కు ఈ నెల 6 వ తేదీన వివాహం జరిగింది. (స్వ. వి)

మదరాసు ధరలు

మదరాసు, మే 11:

బియ్యం - వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరసు 1-కి ఎడ్వర్డు బోమ్మ సేల్పుటాక్సుతో సహా రు. 77-8-0 పెట్లా బంగారు తులం 120-0-0 మాసబంగారు 118-14 0 కిలో వెండి తులం 100 కి (రెడీ) 191-0-0 వెండి తులం 1-కి 1 15 6

వేరుసెనగ. (రేటు కా 1-కి ఎక్స్ కొత్తపట్టణం) ఇపీ (సేల్పుటాక్సు సహా) జబారు రు. 192-8-0 198-0-0 వేరు సెనగనూనె ఎక్సుమిల్లర్ (ఏవరేజి) టిలో 2% యఫ్. యఫ్. ఎ. రు. 391-0-0 391-8-0

కొబ్బరినూనె (37 శాతాల కలదా) ఎగుమతి కాంట్రాక్టు క్వింటాలు. రు. 36-8-9

ఆముదం

కాండి 500 పౌండులకు రు. 285-0-0

పంచదార

"గౌరీ"	(2 అందరు)	91.8 2
"లారియా"	(2 అందరు)	92-2-6
"ప్యారీ"	(2 అందరు)	89-7 5

న్యూయార్కు దూది

న్యూయార్కు, మే 10:

మే 82.60/జూ. జూలై 82 79/82 80 అక్టోబర్ 81 44/81 45 డిసెంబరు 81.31/81 32 మార్చి 81 37 జా. మే 81.33/81 33 జూలై 81 07/81.07 అక్టోబర్ 29.80 29 80.

క్లోజింగ్ బోగసు	83 47
అక్టోబర్ (గరిష్ఠధర)	81 45
(కనిష్ఠధర)	81 20

జూలై వాయిదా ధరలు

నేటి	ప్రారంభం	81 20
నిన్న		81.47
,,	ముగింపు	81 44
నిన్న		81 24

ఉద్యోగవార్తలు

మదరాసు, మే 10: పబ్లిక్ వర్కు సెక్రటేరియటు డిపార్టుమెంటులో సూపరింటెండెంటు శ్రీ టి. పి. కోదండరామ నాయుడు అదే డిపార్టుమెంటులో అసిస్టెంటు కార్యదర్శిగ నియమించబడిరి.

శ్రీయుతులు ఆర్. కాళియప్పన్, ఎ. తంగయ్యన్, యస్. పలనివేలు, కె. బాలకృష్ణన్, కె. వి. శ్రీనివాసరావు, కె. చింతామణి ప్రాదేశిక నిర్మాణ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుగ నియమించబడిరి.

మదరాసు సివిల్ సర్వీసు లిటిగేషన్ యూనిటు బ్రాంచిలోకి సేరుగ తీసుకొనబడిన శ్రీ పి. కందస్వామి, డి. కృష్ణ, వై. నారాయణమూర్తిగార్లు తూర్పు గోదావరి, బళ్లారి, రామనాథపురం జిల్లాలలో శిక్షణకు నియమించబడిరి.

శ్రీ పి. కృష్ణయ్యనాయుడు స్థానిక రిసర్చ్ డిపార్టుమెంటు సూపరింటెండెంటు శ్రీ టి. సంబిశాయర్ అదే డిపార్టుమెంటులో అడిషనల్ అసిస్టెంటు శిక్షకుడుగా నియమించబడిరి.

డాక్టర్ హెచ్. సూర్యప్రకాశరావు గుంటూరునుండి డా॥ సి. బి. ఎతిరాజులు స్థానిక మదరాసు జనరలు ఆస్పత్రిలో ఆర్. యం. ఓ. గ నియమించబడిరి.

డాక్టర్ సి. బి. ఎతిరాజ్ చెంగల్పట్టు డి. యం. ఓ. గ డాక్టర్ సి. యస్. వెంకట సుబ్రహ్మణ్యం స్థానికి నియమించబడిరి.

డాక్టరు ఆర్. మణ్యగపిళ్లై స్థానికి డా॥ పి. యస్. వెంకట సుబ్రహ్మణ్యం కర్నూలు డి. యం. ఓ. గ నియమించబడిరి.

మేలురకం మామిడిపండ్ల ఎగుమతిద్వారా విదేశీ ద్రవ్యార్జన

బొంబై, మే 11: మామిడిపండ్ల వ్యాపారంద్వారా—ముఖ్యంగా శ్రేష్ఠమైన అల్ఫాంజోరకం పండ్ల ఎగుమతిద్వారా—భారతదేశం విదేశీ ద్రవ్య మారకాన్ని ఆర్జించగలుగుతున్నది.

వారంవారం బొంబాయినుంచి ఏడెన్, ఆఫ్రికా, స్విట్జర్లాండు, బ్రిటనులకు వెయ్యి పౌనులకుపైగా పండ్లు విమానాలలో రవాణా అవుతున్నవి. ఏప్రిల్ మాసం మొదలు ఇప్పటివరకూ బొంబాయి విమానాశ్రయంనుంచి 10 వేల పౌన్లు ఎగుమతి అయినవి. జూన్ అంతంవరకూ ఎగుమతి వ్యాపారం బాగా సాగుతుంది. పి. టి. ఐ

గుడివాడలో కాలేజీ స్థాపనకు కార్యవర్గం కృషి

ఇప్పటివరకు 50 వేలు వసూలు

గుడివాడ, మే 9: స్థానిక కాలేజీ కమిటీ కార్యవర్గంవారు కార్యదర్శి రాజా వెంకట్రామయ్యగారి అధ్వర్యమున కాలేజీ స్థాపన విషయంలో అవిరామంగా కృషి సల్పుతున్నారు. 1950 జులై 1 వ తేదీ నాటికి మూడులక్షల రూపాయలు వసూలు చేసినచో గుడివాడలో కాలేజీ స్థాపించుకొనుటకు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు అనుమతి యిచ్చారు. ఈ కాలేజీలో ముందు ఇంటర్మీడియేటు క్లాసు పెట్టబడును. లెక్కలు, ఫిజిక్సు, కెమిస్ట్రీ, చరిత్ర మొదలగునవి ఐచ్ఛికములుగా నుండును.

ఈ కాలేజీకి ఒకలక్ష రూపాయలకు మించి ఎవరు ఎక్కువ యిచ్చిన వారికేర కాలేజీని స్థాపించుటకు, వారికి కాలేజీ మానేజిమెంటులో వంశపారంపర్యపు సభ్యత్వము యిచ్చుటకు, 25 వేల రూపాయలకు తక్కువ కాకుండ యిచ్చినవారికి ఆకమిటీలో వంశపారంపర్యపు సభ్యత్వ మిచ్చుటకు, కాలేజీ కార్యవర్గంవారు నిర్ణయించారు. 5 వేలకు తక్కువ కాకుండ విరాళ మిచ్చినవారికి కమిటీయందు జీవితకాల సభ్యత్వ మిచ్చుటకు, రెండువేలకు తక్కువ కాకుండ యిచ్చినవారికి 6 సం. లవరకు సభ్యత్వ మిచ్చుటకు, వెయ్యికి తక్కువ కాకుండ యిచ్చువారికి 3 సం. వరకు సభ్యత్వ మిచ్చుటకు, రు. 500 లు 250 లు యిచ్చినవారికి కాలేజీ జనరల్ బాడీలో సభ్యత్వ మిచ్చుటకు నిర్ణయించారు. వ్యక్తులే కాక సంస్థలు కూడ విరాళములిచ్చి సభ్యత్వం పొందునట్లు అవకాశం ఏర్పాటు చేయబడింది.

పురప్రముఖులనేకమంది ఉత్సాహంగా విరాళాలిస్తున్నారు. కాలేజీ కార్యవర్గంలోని సభ్యులైన కోజ వెంకట్రామయ్యగారు 5000, పర్వతనేని వెంకటరత్నంగారు 5000 లు, లింగం వీరభద్రయ్యగారు 5000 లు విరాళం యిచ్చారు. వేములపల్లి కోదండరామయ్యగారు 1250, పిన్నమనేని తిరుపతయ్య, యల్లంరాజు హరివారాయణ, ఆదుసుమిల్లి చిన్న నాగయ్యగార్లు ఒక్కొక్కరు 1000 లు విరాళ మిచ్చారు. మొత్తంమీద యింతవరకు రు. 50,000 లు వసూలయింది. నూకల వీరరాఘవయ్యగారు కూడ యీ విషయంలో కృషి సల్పుతున్నారు. కాలేజీ తప్పక జులైకి నెలకొల్పబడగలదని ఆశిస్తున్నారు.

హాంకాంగ్‌లో జాతీయ చైనా విమానాల నిర్బంధం

గవర్నర్‌కు అధికారమిస్తూ జార్జిరాజు ఉత్తర్వు

లండన్, మే 10: 70 జాతీయ చైనా విమానాలను నిర్బంధములో ఉంచుటకు, హాంకాంగ్ గవర్నర్‌కు అధికారమిస్తూ, జార్జిరాజు ఉత్తర్వు జారీచేశారు. ఈ విమానాలు తమవని జాతీయచైనా, తమవని అమెరికా వివాదపడుతున్నవి. హాంకాంగ్ సుప్రీంకోర్టు యీ తగాదాలో తీర్పిచ్చేవరకూ, యీ విమానాలను నిర్బంధంలో ఉంచే అధికారం యీ ఉత్తర్వు వల్ల గవర్నర్‌కు లభిస్తున్నది.

10 వేల బహుమానం

పంజాబుమెయిల్ ప్రమాదం: బీహారుప్రభుత్వ ప్రకటన

పాట్నా, మే 10:

మే 7వ తేదీన పంజాబుమెయిలు ప్రమాదానికి కారకులైనవారిని పట్టిఇచ్చినవారికి గాని లేదా వారి ఖానా తెలిపినవారికి గాని 10 వేల రూ. బహుమతి ఇవ్వబడుతుందని బీహారు ప్రభుత్వం ఈవేళ ప్రకటించింది.

మెయిలు ప్రమాదంలో చనిపోయిన మరో 3 స్థిరి శవాలను బంధువులు ఈవేళ గుర్తుపట్టారు:-

1. దినాపూర్ వాస్తవ్యుడైన సావ ఛామ్ భాటియా కూతురు 18 నెలల పసిపిల్ల.

2 శ్రీమతి ప్రకాశ్ మెహ్రా కుమారుడు-5 ఏళ్ళవాడు.

3. లక్ష్మీకాంత ఝా-దేవఘడ్ పోస్టు జవాను. మైలుప్రమాద బాధితులు నష్టపరిహారానికై 3 నెలల్లోగా దరఖాస్తులు పెట్టుకోవాలి. హర్‌గోవింద ప్రసాద్ సింగ్ అనే రిటైర్డు డిస్ట్రిక్టు జడ్జిని నష్టపరిహార నిర్ణేతగా నియమించారు.

చేనేత పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వసహాయంవివరాలు

హైద్రాబాద్ సమావేశ తీర్మానాలు

హైద్రాబాద్, మే 10: హైద్రాబాద్ సంస్థానంలోని లక్షా పదిహేను వేల మంది చేనేత పారిశ్రామికుల అభివృద్ధికి, చేనేత పరిశ్రమాభివృద్ధికి గాను ఒక కోటి రూపాయలతో నిధినొకటి దానిని ప్రారంభించవలసిందని హైద్రాబాద్ ప్రభుత్వాన్ని కోరుతూ నిన్నటితో ముగిసినసంస్థాన చేనేత కాంగ్రెస్ చతుర్థ మహాసభలు తీర్మానించారు. మహాసభలకు కొండా లక్ష్మణ్ గారు అధ్యక్షత వహించారు. సహకార పద్ధతిమీద నూలు తయారు చేసే మిల్లునొకదానిని ఏర్పాటు చెయ్యవలసిందనీ, నూలు పైద చేనేత వస్త్రం పైన కట్టమ్ము సుంకాన్ని మినహాయించవలసిందని ప్రభుత్వాన్ని కోరారు. వస్త్రం మిల్లులు చీరలను తయారు చెయ్యరాదని నిర్బంధాలు పెట్టి చేనేత పరిశ్రమను ప్రోత్సహించ వలసిందని భారత ప్రభుత్వాన్ని కోరారు. సీతా ఫల్మండి సమీపంలో చేనేతపారిశ్రామికుల పేటలు నిర్మించుటకుగాను ఉచితంగా స్థలము యిప్పించవలసిందనీ, చేనేత పారిశ్రామికుల పిల్లలకులకు హయ్యర్ సెకండరీ వరకు ఉచితంగావిద్య చెప్పించవలసిందనీ సంస్థాన ప్రభుత్వాన్ని కోరారు.

వచ్చే ఎన్నికలలో చేనేత పారిశ్రామికులకు తగు ప్రాతినిధ్య మివ్వవలసిందని అఖిల భారత జాతీయ కాంగ్రెస్‌ను, సంస్థాన కాంగ్రెస్‌ను కోరారు.

జాతీయ యువజన కాంగ్రెస్ సభలపై నిషేధం రద్దు

జాతీయ యువజన కాంగ్రెస్ యాజమాన్యాన జరుగు సభలను నిషేధించుతూ హైద్రాబాద్ పోలీసు కమిషనరు, ఏప్రిల్ 29 న జారీ చేసిన ఉత్తరువును, రద్దు చేశారు.

రేడియో

మే 13 శనివారం

విజయవాడ

ఉ. 7 తెలుగున వా॥ 7-15 ఎం. రామలింగశాస్త్రి 8 ఆంగ్లమున వా॥ 8-15 శ్రోతలుకోరిన పాటలు (రి) 8-30 ఎం. వెంకటరావు వీణ మ. 1 చిత్రవాణి (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 బొమ్మరిల్లు పరీక్షలలో పెదబాపగారు ప్రకృతి చింతలు పేడినీళ్ళ సముద్రాలు సా. 5-30 ఎం. రామలింగశాస్త్రి 6 ఆంగ్లమున వా॥ 6-20 తలట్ మహమ్మద్ (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఉభయ కుశలోపరి 7-45 మద్రాస్ వలె 9 ఆంగ్లమున వా॥ 9-15 క్లారినెట్ నిలయవిద్వాంసుడు 9-30 గానసుధ (రి) 9-45 మద్రాస్ వలె.

మద్రాసు (ఎ)

ఉ 7-30 శాంతాబాయ్ మాధవరావు 8. ఆంగ్లమున వార్తలు 8-15 ఉదయసంగీతం (రి) 8-30 నిలయ విద్వాంసుడు. మ. (బి) వలె 1-30 ఆంగ్లమునవా॥ 1-40 హిందీలో వా॥ 4. పిల్లల కార్యక్రమం ఆంగ్లమున 4-30 పాశ్చాత్య సంగీతం (రి) సా 5-30 మహారాజపురం సంతానం. 6 ఆంగ్లమునవా॥ 6-20 టి. సుందరి 7. ఎస్ గంగపీణ 7-45 మైసూర్ టి. చౌడయ్య వయోలిన్ 9. ఆంగ్లమున వా॥ 9-15 తేయాకు ఆంగ్ల ప్రసంగం 9.30 (బి) వలె. 10. పాశ్చాత్య సంగీతం (రి)

మద్రాసు (బి)

ఈ 7 తెలుగున వార్తలు, 7-15 టి, లక్ష్మీనారాయణయ్యర్ (రి), 7-45 (ఎ) వలె. 8-30 బాలానందం నిర్వహణ న్యాపతి కామేశ్వరి. మ 1 మహిళా మండలి సంస్కృత సాహిత్యములో ప్రకృతి, నదీవర్ణన ప్రసంగం ఎన్. కల్యాణసుందరి జగన్నాథ్ 1-30 (ఎ) వలె. 1-50 తెలుగున వార్తలు. 2 వేణువు నిలయవిద్వాంసుడు, 2-15 తాళక్కుడి అయ్యస్వామి, 4 (ఎ) వలె, సా 5-30 (ఎ) వలె, 6-20 సాయంసంగీతం (రి). 6-30 గ్రామస్థుల కార్యక్రమం నవ్యసాహిత్య పరిచయము, ప్రసంగం, తాండవకృష్ణ, 7 తెలుగునవార్తలు, 7-15 కవితా ప్రక్రియలు, చిత్రకవితి, ప్రసంగం, శ్రీరంగం శ్రీనివాసరావు 7-45 (ఎ) వలె 9-30 ఎస్. వి. పార్థసారథి, 9-45 ఎయిర్ వాయిస్ ఆర్కెస్ట్రా 10 శాస్త్రీయ సంగీతం (రి).

హైదరాబాదు

ఉ 7 తెలుగున వా॥ 7-15 సత్యనారాయణ రాజు 7-15 పెరిందేవి 8 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ ఖయాల్ దేసికర్ నన్నేబాబు కన్వర్ 9-15 భజన్ నన్నేబాబు కన్వర్ మ 12-30 నూజ్ హాన్, దురానీ రికార్డులు 1-30 ఆంగ్లమున వా॥ 1-50 తెలుగున వా॥ సా 5 భజన్ నన్నేబాబు కన్వర్ 5-10 ఘజల్ గీత్ మనోరమాదేవి 5-25 ఘజల్ గీత్ జకీరాలీ 6 ఆంగ్లమున వా॥ 6-20 పీలుకీ తుమ్రీ జకీరాలీ 6-30 గ్రామసీమ శాస్త్రీ విజ్ఞానము అగ్ని పర్వతాలు ప్రసంగం బుడబుక్కల జోస్యము రూపకము రచన కె. ఎస్. శర్మ 7 తెలుగున వా॥ 7-15 నాగార్జున చరిత్రము యక్షగానము 8-30 పెరిందేవి 8-45 సత్యనారాయణ రాజు 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 ఆస్ కా ఖత్ మిలా 9-15 ఖయాల్ దర్బారీ కన్హారా నన్నేబాబూ కన్వర్ 10-10 ఘజల్ గీత్ మనోరమాదేవి 10-20 భజన్ నన్నేబాబు కన్వర్.

సుప్రీంకోర్టులో బత్తెన రామకృష్ణారెడ్డిగారి అప్పీలు

నెల్లూరు, మే 9: ఈ పట్నంనుండి వెలువడు 'ప్రజారాజ్యం' మానేజింగ్ ఎడిటరు బత్తెన రామకృష్ణారెడ్డిగారు మద్రాసు హైకోర్టుతీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలు దాఖలుచేసి నిన్న యిక్కడకు వచ్చారు. మద్రాసు హైకోర్టువారు కోర్టు ధిక్కార నేరమునకింద యీయనకు మూడు మాసాలు శిక్ష విధించియున్నారు. (స్వ. వి.)

ప్రకటన

మచిలీపట్టణము (బందరు) (Masulipatam) లో మాఆంధ్రదైనిక, సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు రామనాయుడు పేటలోనుండు శ్రీ బుద్ధరాజు నాగేశ్వరరావుగారిస్థానే సర్కిల్ పేటలో నుండు శ్రీ బోనం వెంకట నరసయ్యనాయుడుగారిని 11-5-50 నుండి నియమించడమైనది.

మేనేజరు,
ఆంధ్రపత్రిక, జి. టి. మద్రాసు.

ప్రకటన

గుంటూరు, హిందూ కాలేజిలో నేను లెక్చరర్ ఉద్యోగమునకు రాజీనామా యిచ్చి, 1-6-50 తేదీ నుండి "వాణి ట్యూటోరియల్ కాలేజి" గుంటూరు అను పేరుతో, ఒక ట్యూటోరియల్ కాలేజిని ప్రారంభించుచున్నానని, ఆంధ్రదేశములోని విద్యార్థి బృందమునకు, వారి తండ్రులకు తెలుప సంతసించుచున్నాను. మీ ఆదరణాభిమానములను అభిలషించుచున్నాను.

అ. 2 ల పోస్టేజి స్టాంపులతో ప్రాస్పెక్టసుకు వ్రాయండి.

పి. ఆర్. శ్రీనివాసన్, ఎం. ఏ. (ఆనర్సు).

XX-22C-76

కాస్సెల్స్

పేటెంటెడ్ పంకాలు

కొంటే శ్రేష్ఠరకం కొన్నట్లే

బ్రిటిష్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్సుకు అనుగుణంగా తయారైనవి. డైరెక్టరేట్ జనరల్, ఇండస్ట్రీస్ & సప్లైవారు ఆమోదించినవి. పూర్తిగా పూచీ కలవి

గమనికలు:
కాస్సెల్స్, ఆనంద్ లక్కీ ఏ సి. మరియు అజాద్ డీ. సి. పంకాలు

మాచ్‌వెల్ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్.
మేనేజింగ్ ఏజెంట్లు:
కాస్సెల్స్ లిమిటెడ్.
సబ్జీమండీ, ఢిల్లీ.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ సెల్లింగ్ ఏజంట్సు:
మెసర్సు మురుగప్ప ఏజెన్సీస్ లిమిటెడ్, 106. ఆర్మీనియన్ వీధి, మద్రాసు
ఫోన్: 2941, గ్రామ్: "EMAGENCYS"
డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్ర ఏరియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు లలితా ప్రసాద్ అండ్ కంపెనీ, విజయవాడ.
మద్రాసు స్టాకిస్టులు:
మెసర్సు ఎం. టి. రాజెన్ అండ్ కో, 195, నేతాజి సుభాష్‌చంద్రబోస్ రోడ్డు, మద్రాసు. ఫోన్: 2175.
తిరుచునాపల్లి, కోయంబత్తూరు జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు చెయిన్సు లిమిటెడ్, నం 35, చైనాబజారురోడ్డు, తెప్పకులం పోస్టు, తిరుచినాపల్లి

అద్భుత వ్యక్తి

రాజ. జ్యోతిషి.

జ్యోతిషసామ్రాట్ పండిత శ్రీరమేశచంద్ర భట్టాచార్య జ్యోతిషార్ణవ, ఎం. ఆర్. ఏ. ఎస్. (లండన్). అంతర్జాతీయ విఖ్యాతిగాంచినవారు. కాశీలోని వారణాసి పండిత మహాసభకును, కలకత్తాలోని ఆల్ ఇండియా అస్ట్రాలాజికల్ అండ్ అస్ట్రానామికల్ సొసైటికిని అధ్యక్షుడు. భారతదేశములోనే గాక ప్రపంచమంతట (ఉదా. ఇంగ్లండు, అమెరికా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, చైనా, జపాన్, మలయా, జావా, సింగపూరు వగైరా) అసమాన ఖ్యాతిగాంచిరి. కోరికుండగనే వీరి గొప్ప అతిమానుషశక్తుల నంగీకరించును, ప్రపంచపు మారుమూలలనుండి సుప్రసిద్ధ వ్యక్తులు యోగ్యతాపత్రికల పంపి యుండిరి.

ఈ మహా జ్యోతిష్కుడు, హస్తసాముద్రికుడు, తాంత్రికుడు ఒకసారి చూసి చూడటంలోనే ఎవరి భూతభవిష్యద్వర్తమానముల నైనను తెల్పగలరు. డాక్టర్లు, కవిరాజులు నిరాశజెందిన జబ్బులను తన యోగ, తాంత్రిక శక్తులచే నయము చేయగలరు. క్లిష్టమైన దావాలలో ప్రజలకు సహాయపడగలరు. అపాయములనుండి రక్షిణ. వంధ్యాత్వ నివారణ, కుటుంబ అసౌఖ్యముల నుండి జనులకు విముక్తి కలిగింపగలరు.

అన్ని ఆశలూ కోల్పోయిన వ్యక్తులు పండిట్జియొక్క శక్తులను పరీక్షింపవలయు నని కోరబడుచున్నారు.

అద్భుత తాయెత్తులు (గ్యారంటీ)

పని చేయనిచో డబ్బు వాపసు.

ధనదకవచము, లేక రోత్సుచైల్డు తాయతు:- దీనిని ధరించినవారు కొద్ది క్రమంలో అధికధనాన్ని ఆర్జించగలరు. లక్ష్మీదేవి వారిఇంట్లో చిరస్థాయిగావుండి, పుత్రసంతానం, అపారసంపద, దీర్ఘాయువు, ప్రేమప్రతిష్ఠలుచేకూర్చును. దరిద్రుడ్జిహ్వ(తంత్రములో వ్రాసియున్న ప్రకారం) రాజువలె ధనవంతుని చేయును. వెల రు 7-10-0 ప్రత్యేకపుది, శీఘ్రప్రయోజనాన్ని కల్గించగల ప్రభావంగలది. రు 29-11-0. అత్యధికప్రయోజనంగల సూపర్ స్పెషల్ రు 129-11-0.

బగళముఖి కవచము:- ఇది మీ శత్రువులను జయించుటకు రోద్దుదును. ఈకవచ ప్రభావంవల్ల దీనిని దరించినవారు ఉద్యోగంలో అభివృద్ధి. అధికారుల ప్రాపకము పొందగలరు. సివిల్, క్రిమినల్ వ్యాజ్యములలో గెలుపుహామ్చుట సాటిలేనిది. ఇది అన్ని ప్రమాదములకు. అపాయములకు రక్షణము. వెల రు 9-2-0 ప్రత్యేకపుది శీఘ్రప్రయోజనాన్నికలిగించేది రు 34-2-0 (భోపాల్‌కేసును గెలిచిన భోపాల్‌కుమార్ దీనిని ధరించెను) అధిక ప్రయోజనంగల సూపర్ స్పెషల్ రు 184-4-0.

మోహిని కవచం:- శత్రువులను మిత్రులుగాను- మిత్రులను అతి మిత్రులుగాను చేయును. వెల రు 11-8-0 ప్రత్యేకపుది. సత్వర ప్రయోజనకారి రు 34-2-0 అత్యధిక ప్రయోజనం గల సూపర్ స్పెషల్ రు 387-14-0.

నృసింహ కవచం:- ఈ కవచము ధరించినయెడల స్త్రీల వంధ్యాత్వముపోవును. స్త్రీల జబ్బులు చదుచును. పొత్తికడుపులో గడ్డ కట్టుకున్న రక్తము నడలును. బహిష్టు సక్రమమగును. దయ్యములనుండి ఘాతములనుండి రక్షించును. వెల రు 7-5-0. శీఘ్ర ఫలితముల గూర్చు స్పెషల్ రు 13-9-0 సూపర్ స్పెషల్ రు. 63-9-0.

సరస్వతి కవచం:- పరీక్షలలో తరచు తప్పు. జ్ఞాపకశక్తిలేక విన్నదైన మరికం గడకపోవుట దీనిని ధరించాలి. వెల రు 9-9-0 స్పెషల్ రు 33-9-0 మేధిత పర్యంతమూ మంచి ఫలితాలు ఇచ్చేసూపర్. రు 427-13-0.

యోగ్యతాపత్రములతో వివరములు గల కేటలాగు కోరినవారికి ఉచితముగా పంపబడును.

ఆల్ ఇండియా అస్ట్రాలాజికల్ & అస్ట్రానామికల్ సొసైటి.
(రిజిస్టర్డు) (స్థాపితం: 1907 A D.)
(దూరప్రాచ్యంలోనూ భారతదేశంలోనూ నమ్మకమైన, పురాతన అస్ట్రాలాజికల్ సొసైటీ)
హెడ్డాఫీసు: 105 (A. P. M.) స్ట్రీట్, 'బసంత్ నివాస్' కలకత్తా 5 సంప్రదించు వేళలు: ఉదయం 8-30 మొదలు 11 వరకు ఫోను బి. బి. 3585, బ్రాంచి ఆఫీసు: 47 ధర్మతుల్లావీధి (వెల్లింగ్టన్ స్క్వేర్ జంక్షన్) కలకత్తా 13 ఫోను Central 4065. సంప్రదించు వేళలు: సాయంత్రం 5 మొదలు 7 వరకు.
లండన్ ఆఫీసు:- మిస్టర్ ఎం. ఎ. కర్టిస్ 7-A, జస్ట్ పీ, రేనెస్ పార్కు, లండన్.

పండితారాధ్యచరిత్ర

పాల్కురికి సోమనాథ కవి రచించిన ఉత్తమ ద్విపదకావ్యము. వెల రు. 5/-

ఆంధ్రగ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Chetty Street, G. T. Madras